


## ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 09, ఆగస్టు 2025 16 పేజీలు

# రక్షాబంధన్ విడదీయలేని.. బంధం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. సోదర సోదరీమణుల మధ్య అనురాగాలు, ఆప్యాయతలు, అనుబంధాలను గుర్తుచేస్తుంది రాఖీ పౌర్ణమి. సంవత్సరంలో ఒకరోజు సోదరీమణులు ఎక్కడ ఉన్నా తమ సోదరుల వద్దకు చేరుకొని రాఖీలు కట్టి అక్కాచెల్లెళ్ల, అన్నదమ్ముల అనుబంధాన్ని చాటుకుంటారు. కానుకలు సమర్పిస్తారు. తమ సోదరులు మంచి స్థాయిలో ఉండాలని కోరుకుంటారు. స్వీట్లు అందజేస్తారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధం రక్త సంబంధం. ఎక్కడ ఉన్నా, ఎంత దూరంలో ఉన్న అనురాగం, అనుబంధాలను కొనసాగిస్తూనే ఉంటారు. గ్రామాల్లో రాఖీ పౌర్ణమి హడావుడి ప్రారంభమైంది. ఎక్కడ చూసినా రకరకాల, రంగురంగుల రాఖీలతో కూడిన దుకాణాలు దర్శనమిస్తున్నాయి. దుకాణాలన్నీ రాఖీల అమ్మకాల కొనుగోలుతో రద్దీగా మారాయి.

2వ పేజీలో...

నేడు రాఖీ పౌర్ణమి ఆనందోత్సవాలతో, ఘనంగా, అనుబంధం, ఆప్యాయంతో జరుపుకొనున్నారు. రాఖీ పౌర్ణమిని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. సోదరులకు సోదరీమణులు ప్రేమ సూచకంగా రాఖీ కట్టడం

- సోదర, సోదరీమణులది రక్తసంబంధం
- సోదరులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్ష
- రాఖీ పౌర్ణమి గురించి పురాణాల్లో పలు కథలు
- ద్రౌపది, శ్రీకృష్ణుల అనుబంధం ఆదర్శనీయం
- ఇంద్రాణి ప్రోత్సాహం ఆదర్శప్రాయం ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ
- నేడు రక్షాబంధన్ పర్వదినం



6వ పేజీలో...

## నెరవేరనున్న సాగర్ ఆయకట్టు రైతుల కల

- రూ.630 కోట్ల అంచనాతో వంగవీడులో జవహార్ లిఫ్ట్ స్కీం
- ఈ నెల 10న భట్టి విక్రమార్కచే భూమిపూజ
- హాజరు కానున్న మంత్రులు ఉత్తమ్, వాకిటి, కోమటిరెడ్డి

మధిర, ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ పరిధిలోని మధిర ఎర్రుపాలెం మండలాలకు చెందిన సాగర్ ఆయకట్టు చివరి భూముల రైతుల చిరకాల కోరిక సాకారం కానున్నది. వైరా ఏరుపై మండల పరిధిలోని వంగవీడు గ్రామం సమీపంలో నూతనంగా రూ 630 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు చేసిన జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు ఈనెల 10న మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయనున్నారు.నాగార్జునసాగర్ ఆయకట్టు కింద చివరి భూములుగా ఉన్న నియోజకవర్గ పరిధిలోని మధిర ఎరుపాలెం మండలాల వ్యవసాయ భూములకు సాగునీటిని అందించేందుకు గానుసంబంధించి రెండవ జోన్లో సాగర్ నీటిని అందించేందుకుగాను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా





2 లో...

## కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్

రుద్రంపూర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి, కొత్తగూడెం జిఎం కార్యాలయంలో వివిధ విభాగాధిపతులతో



## రక్షాబంధన్ విడదీయలేని అనుబంధం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పండుగ ప్రాధాన్యత. రాఖీ అనగా రక్షణ బంధం. తమ సోదరులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ రాఖీలు కడతారు. ఉపనయనం అయినవారు రాఖీ పౌర్ణమి రోజు పాత జంధ్యాన్ని తీసివేసి కొత్త జంధ్యాన్ని ధరిస్తారు. గాయత్రి పూజ చేసుకొని నూతన యజ్ఞోపవీతాన్ని వేసుకుంటారు. రాఖీ పౌర్ణమి ఎందుకు జరుపుకుంటారు అనేదానికి పురాణాలు, ఇతిహాసాలు పలు రకాల కథలను తెలపడం జరిగింది. పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీరుడై తన పరివారం అంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకున్నారు. భర్త నిస్సహాయతను గమనించిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచించింది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేసేందుకు ఉత్సాహాన్ని కల్పించింది. అదే రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీ నారాయణ లను పూజించి రక్షాను దేవేంద్రుడు చేతికి కడుతుంది. గమనించిన దేవతలంతా వారు పూజించిన రక్షాలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందాడు. శచీ దేవి ప్రారంభించిన రక్షాబంధనం నేడు రాఖీ పండుగగా జరుపుకుంటారని పురాణాలు పేర్కొన్నాయి. రాఖీ పౌర్ణమి చరిత్రను పరిశీలిస్తే పలు కథలు ఉన్నాయి. ద్రౌపది, శ్రీకృష్ణుని బంధాన్ని తెలుసుకోవచ్చు. ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్పదిగా చెప్పవచ్చు. శిశుపాలుడని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుడి చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది. గమనించిన ద్రౌపది తన పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టు కట్టింది. అందుకు కృతజ్ఞతగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇచ్చాడు. అంతేకాకుండా దుశ్శాసనుడి దురాగతము నుండి ఆమెను కాపాడాడు. దీని ప్రకారం రాఖీ పౌర్ణమి జరుపుకోవడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. మరొక కథను పరిశీలిస్తే శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలోనే ఉండిపోతాడు. శ్రీ మహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధనం కట్టి తన భర్తను వైకుంఠనికి తీసుకెళ్తుంది. దీంతో రక్షాబంధన్ కి ప్రాధాన్యత ఏర్పడింది. అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడు కథ కూడా రక్షాబంధన్ ప్రాధాన్యతను తెలియజేస్తుంది. హయగ్రీవ అవతారం కూడా రక్షాబంధనం ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పురాణాలు చెబుతున్నాయి. రాఖీ పౌర్ణమి రోజు సోదరీమణులు తమ సోదరుల ఇళ్లకు వెళ్తారు. ముందుగా కుంకుమ బొట్టు పెడతారు. గంధం కూడా పెడతారు. ఆ తర్వాత శ్లోకం చదివి రాఖీ కడతారు. సోదరుడిని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేస్తారు. హారతి కూడా ఇస్తారు. స్వీట్లు తినిపిస్తారు. బహుమతులు, కానుకలు సమర్పిస్తారు. ఈ విధంగా రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకుంటారు. సోదరీమణుల సహకారంతో ఎంతో మంది సోదరులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగారు. ఉన్నత స్థాయికి ఎదగటానికి సహకరించిన, ప్రోత్సహించిన సోదరీమణులను గుర్తు చేసుకుంటారు. ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ వరుసగా మూడు రోజులు సెలవులు రావడం శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, శనివారం రాఖీ పౌర్ణమి, ఆదివారం సెలవు దినం కావడంతో ఆర్టీసీ అధికారులు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి కి వివిధ ప్రాంతాల నుండి తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు సోదరీమణులు రానున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం అదనపు ట్రిప్పులను నడుపుతున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ సర్వీసులు నడుపుతున్నారు. ఈనెల 8 నుంచి 11 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు ఆర్టిసి డిపోల ద్వారా 536 అదనపు ట్రిప్పులను నడిపేందుకు నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి హైదరాబాదుకు కూడా ఎక్కువమంది వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలో ఆర్టీసీ అధికారులు ట్రిప్పుల సంఖ్యను పెంచారు. రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి ప్రయాణించేందుకు వీలుగా బస్సులను అందుబాటులో ఉంచారు. సూర్యాపేట డిపో నుంచి ఎక్కువగా 152 ట్రిప్పులు నడుపుతున్నారు. అతి తక్కువగా నార్కెట్పల్లి డిపో నుంచి 32 అదనపు ట్రిప్పులు నడుపుతున్నారు. ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో కూడా ఇబ్బందులు పడకుండా ట్రిప్పులను నడిపేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారు. కోదాడ డిపో నుంచి 35 అదనపు ట్రిప్పులు, సూర్యాపేట డిపో నుంచి 152, యాదగిరిగుట్ట డిపో నుంచి 142, నార్కెట్పల్లి డిపో నుంచి 32, దేవరకొండ డిపో నుంచి 71, మిర్యాలగూడ డిపో నుంచి 68, నల్లగొండ డిపో నుంచి 64 అదనపు ట్రిప్పులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నెరవేరనున్న సాగర్ ఆయకట్టు రైతుల కల

ఈ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ కు రూపకల్పన చేశారు. 2009!!14 ప్రభుత్వ కాలంలో మధిర నియోజకవర్గానికి తొలిసారి ప్రాతినిధ్యం వహించి దివంగత సీఎం డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్లో, ఆ తర్వాత కొణిజేటి రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రుల క్యాబినెట్లో డిప్యూటీ స్పీకర్ గా పనిచేసిన సందర్భంగా సాగర్ నీటిని రెండో జోన్ కింద మళ్లించేందుకు గాను సర్వే తో పాటు ప్రతిపాదనలను చేపట్టాలని ప్రభుత్వం ద్వారా ప్రకటన చేయించిన సంగతి తెలిసిందే. రెండవ జోన్ కింద నీటి మళ్లింపు ప్రక్రియ ఉమ్మడి రాష్ట్రాల పరిధిలో ఉన్న నేపథ్యంలో గడచిన పదేళ్ల కాలంలో ఈ హామీకి గత పాలకులు స్పందించలేదు. తిరిగి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడడం, డిప్యూటీ సీఎం హోదాలో భట్టి విక్రమార్క తన హామీని నిలబెట్టుకునే అవకాశాన్ని అమలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ప్రస్తుతం పాలేరు రిజర్వాయర్ నుండి వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలతో పాటు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు సమృద్ధిగా రానున్న నేపథ్యంలో రెండో జోన్ ప్రతిపాదనల కంటే మెరుగైన రీతిలో రెండు మండలాల చివరి భూముల ఆయకట్టు రైతాంగానికి ఏడాది పొడవునా నీటిని అందించేందుకు వంగవీడు వద్ద జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శ్రీకారం చుట్టడం భట్టి విక్రమార్క వ్యూహాత్మక ఆలోచనలకు ఉదాహరణకు చెప్పవచ్చు.సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏనుకూరు నుండి వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలను తరలించడం, తద్వారా రిజర్వాయర్ పరిధిలో ఉన్న ఏరు ద్వారా మధిరకు గోదావరి నీటిని తరలించి ప్రస్తుతం ఏర్పాటు చేయనున్న వంగవీటి జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మూడు పంపు షెడ్ల నుండి కాలువలను సాగర్ కాలువలకు అనుసంధానం చేసి నీటిని గ్రావిటీ ద్వారా చివరి భూములకు సాగునీటినందించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతున్నదని అధికారిక అంచనా.

ఈ మేరకు సుమారు 250 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించవలసిన అవసరం ఉంది. ఇప్పటికే వైరా ఏరు పై జాలిముడి వద్ద ఆనకట్టను నిర్మించి మధిర బోనకల్ మండలాల రైతాంగానికి సాగు తాగునీటిని అందించడంతోపాటు ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేందుకు 2009 !! 10 లో రూపకల్పన చేసి 2013లో పూర్తి చేయడం తెలిసిందే. ఈ క్రమంలోనే వంగవీడు వద్ద నిర్మించే లిఫ్ట్ స్కీం ద్వారా మధిర ఎర్రుపాలెం మండలాల్లో పూర్తిస్థాయిలో సాగర్ ఆయకట్టు కింద ఉన్న భూములను సస్యశ్యామలం తో పాటు పలు చెరువులను నింపడం ద్వారా పర్యాటకంగా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమం కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు.

**భూమి పూజకు హాజరుకానున్న మంత్రులు :**

వంగవీడు గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయమన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ అధికారులు**

మంత్రుల పర్యటన నేపథ్యంలో వంగవీడు గ్రామంలో సభా స్థలం, మధిర పట్టణంలో హెలిపాడ్ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వైరా ఏసిపి రెహమాన్ ఆర్డీవో నరసింహారావు, ఐబి డి. ఈ నాగబ్రహ్మం, సీఐ దోమల రమేష్, తాసిల్దార్ రాంబాబు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పరిశీలించారు.

వీరితోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్అద్దంకి రవిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నాయకులు చావ వేణు, కర్నాటి రామారావు నిడమానూరు వంశీ తో పాటు పలువురు ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లాలో "ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్"**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, మెనూ అమలు పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేపట్టిన "ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్" కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్నారు. భోజన పదార్థాల నాణ్యత, రుచి, మెనూ ప్రకారం వంటవిధానం, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థుల నుండి భోజనంపై అభిప్రాయాలు సేకరించి, తక్షణ సవరణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి నిరక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు వచ్చే అతిథులు కోర్చోడానికి వీలుగా షామియాన, కుర్చీలు, బారికేడింగ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారిగా స్టాల్స్ ఏర్పాటు చేయుటకు డిఆర్డీఓకు ఈ నెల 11వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో రాఖి వేడుకలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డిపిఓ స్టాఫ్, ఇతర మహిళా పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌కు రాఖి కట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు మన సాంస్కృతిక విలువలను గుర్తుచేస్తాయన్నారు. పోలీస్ వ్యవస్థలో కూడా మానవీయ సంబంధాలు, గౌరవబద్ధమైన పరస్పర సంబందాలు ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలన్నారు. రాఖి కట్టే ప్రతి బంధం ఆడపిల్లలకు రక్షణ కలిగించే ఒక వాగ్ధానంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూవివాదంలో యువకుడు పై దాడి..

**. గురువారం రాత్రి పది గంటల సమయంలో జరిగిన ఘటన**
**...పోలీసుల అదుపులో నిందితులు.**
**.. 12 మందిపై కేసు నమోదు...**

*చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 8*

భూమి వివాదంలో ఓ యువకుడు పై విచక్షణ రహితంగా కత్తులతో దాడి చేసిన ఘటన మండల కేంద్రమైన చింతకాని ఎస్సీ కాలనీ చిన్న దొర నివాస ప్రాంతం లో గురువారం రాత్రి 10:00 సమయంలో చోటుచేసుకుంది ...పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మండల కేంద్రమైన చింతకాని ఎస్సీ కాలనీ వాసులకు 2016 17 సంవత్సరంలో అనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేసింది ఈ క్రమంలో 50 మంది దళితులకు మూడు ఎకరాల భూమిని ఇచ్చేందుకు ఆనాటి ప్రభుత్వం ఎక్కువ మోతాధులు భూమి లేకపోవడంతో ఎనిమిది మందికి 24 ఎకరాల భూమిని ఆనాటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది ఈ 24 ఎకరాల భూమిని దళితులు సేద్యం చేసుకుని తద్వారా వచ్చే లాభాలను అందరూ సమానంగా పంచుకోవాలనీ ఆనాడు ప్రాథమికంగా నిర్ణయించుకోవడం జరిగిందని ఆక్రమంలోనే మొదట మూడు సంవత్సరాలు పాటు 24 ఎకరాలను సేద్యం చేసుకుంటూ 50 కుటుంబాలకు చెందిన దళితులు సమానంగా పంచుకునేవారని కానీ గత కొంతకాలం నుంచి పట్టాలు ఎవరికైతే ఇచ్చారో అట్టి ఆ ఎనిమిది మందే ఆ భూమిని అనుభవిస్తూ మిగిలిన దళితులకు ఏమాత్రం ఇవ్వటం లేదని వారు అన్నారు ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం తాసిల్దార్ కార్యాలయం ఎదుట దళితులు ఆధ్వర్యంలో మూడురోజుల పాటు అందరికీ సమానంగా భూమిని పంచాలని ధర్నా కూడా నిర్వహించారు ఈ క్రమంలో గురువారం రాత్రి



10 గంటల సమయంలో చర్చికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న నారపోగు రామకృష్ణ అనే యువకుడు( 35 )10 ఇదే గ్రామానికి చెందిన పలువురు పథకం ప్రకారమే కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేశారు ఈ దాడిలో రామకృష్ణ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతుంటే స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇట్టి విషయంపై ఎస్సై షేక్ నాగులమిర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నేరాలు-దారుణాలు

### బస్సులో అనారోగ్యంతో వ్యక్తి మృతి

*..వైరా ఆగస్టు 8 ప్రభాతవార్త.*





వైరా బస్టాండ్ సమీపంలో సుకుమార్ జిల్లా గుడారా గ్రామానికి చెందిన దేవశిషా(30) ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మార్గం మధ్యలో మృతి చెందాడు. బస్సులో ప్రయాణికులు, బస్సు డ్రైవర్ వివరాల ప్రకారం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొంది తిరిగి వస్తుండగా భద్రాచలం బస్సులో స్వగ్రామానికి వెళ్తుండగా వైరా ఆర్టీసీ బస్టాండ్ సమీపానికి వచ్చేసరికి మృతి చెందాడు. బస్సు డ్రైవర్ వైరా బస్టాండ్ లో బస్సును నిలిపివేసి బస్సు స్టేషన్ మాస్టర్ కి సమాచారం ఇచ్చి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగా ట్రైనింగ్ ఎస్సై పవన్ వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# ఆర్ ఎం సార్ జర వైరా బస్టాండ్ వైపు చూడండి..!

**పారిశుద్ధ్య లోపంతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..**
**!బస్టాండ్ ఆవరణ ను వ్యాపారంగా మార్చుకున్న వ్యాపారస్తులు.**

*వైరా. ప్రభాతవార్త ఆగస్టు 8*

.!వైరా బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు ఎటు పోవాలన్న కానీ వైరా బస్టాండుకు వచ్చి బస్సు ఎక్కవలసింది. నిత్యం 100ల సంఖ్యల్లో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఎంతోమంది ప్రయాణికులు వెళ్తూ వస్తూ ఉంటారు. కానీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేవంటే ఎవరో నమ్మరు. బస్టాండ్ ఆవరణలో కొందరు వ్యాపారస్తులు పూలను గ్రేడింగ్ చేసుకుంటూ ప్రయాణికులకు ఆటంకంగా మారారు. ఈ వ్యవహారమంతా స్టేషన్ మాస్టర్ ముందు నడుస్తున్న కానీ పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు ఆశ్చర్యాన్ని గురవుతున్నారు. అనుమతులు లేకుండా బస్టాండ్ ఆవరణలో వ్యాపారాలు..!బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు ఇబ్బందికరంగా కొందరు



వ్యాపారస్తులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పార్సెల్ సేవలతో వివిధ రకాల వస్తువులు, పూలను తీసుకొని వచ్చి గ్రేడింగ్ చేస్తూ ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందంటూ ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీకి వచ్చే ఆదాయాన్ని గండి కొట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. కానరాని పారిశుద్ధం...!వైరా బస్టాండ్ లో ఎక్కడ చూసినా కానీ పారిశుద్ధం కానరాదు. బస్టాండ్ ఆవరణలో నీరు నిల్వ ఉండి, చెత్తాచెదారం నిల్వలు పేరుకు పోతున్నాయి. బస్టాండ్ ఆవరణలో వ్యాపారస్తులు ఖాళీ ప్రదేశాల్లో వారి చెత్తను పారబోస్తున్నారు ప్లాస్టిక్ కవర్లు తదితర చెత్త ఎక్కడికక్కడ పడేస్తుండడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. చర్యలు చేపట్టాలి



అంటున్న ప్రయాణికులు..!బస్టాండ్ ఆవరణలో పారిశుధ్య పనులను చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా హెచ్చరించేలా చర్యలు చేపట్టాలి. చుట్టూ దుకాణాల సముదాయాలు హోటల్లు తదితల వారు చెత్తాచెదారం వేయకుండా చూడాలని ఈప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వైరా బస్టాండ్ ని కొత్త మోడల్గా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. మధిర డిపో మేనేజర్ వివరణ...!మధిర డిపో మేనేజర్ ని సమస్యల పై వివరణ అడగగా ఇప్పటివరకు నా దృష్టికి రాలేదు. వైరా బస్టాండ్ నేను బస్టాండ్ స్టేషన్ మాస్టర్ ని అడిగి తెలుసుకుని సమస్యను పరిష్కరిస్తా అన్నారు..

### కారేపల్లిలో రాఖీ పౌర్ణమి సందడి



*కారేపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త*

అక్క తమ్ముళ్ల అన్నా చెల్లెలు అనుబంధానికి అర్థం పట్టే వేడికి రాఖీ పౌర్ణమి సోదరీమణులు తమ సోదరులు ఎక్కడ ఎంత దూరంలో ఉన్నా వయ్య ప్రయాసలు కూర్చి రాఖీ పౌర్ణమి రోజు రక్షాబంధన్ కట్టడం ఆనవాయితీ. ఈ సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాఖీ, స్వీట్స్ దుకాణాలు సందడిగా మారాయి. గ్రామాలలో మహిళలు ఇండ్లకు రావటంతో పండగ వాతావరణం నెలకొంది. గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది.. శనివారం రాఖీ పండుగ కావటంతో గ్రామాల్లోని దుకాణాలు వివిధ రకాల రాఖీలతో కళకళలాడుతున్నాయి. చిన్నారులు, యువతులు, మహిళలు రాఖీ దుకాణాల వద్ద బారులు తీరారు. వివిధ రకాల రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామాల్లోనీ స్వీటు షాపులు కూడా కళకళలాడుతున్నాయి. మండల కేంద్రమైన కారేపల్లి లోవ్యాపారులు తీరొక్క రాఖీలను విక్రయానికి సిద్ధంగా ఉంచారు.

### ఘనంగా మహాలక్ష్మి వ్రత పూజలు

*కారేపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త*

శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా పలు దేవాలయాల్లో, నివాసాల్లో మహిళలు వరలక్షీ ్మ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. సంతోషిమాత దేవాలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించి కుంకుమార్చన చేశారు. అమ్మవారి సన్నిధిలోని శ్రీచక్రానికి పూజలు నిర్వహించి సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం చేశారు. అమ్మవారికి ఒడి బియ్యం పోయడంతోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్షీ ్మ వ్రతాలను ఆచరించారు. ప్రతి ఇంట్లో లక్షీ ్మదేవి ప్రతిమలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పండ్లు, పువ్వులు, పిండి వంటకాలు పెట్టి పూజించారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పలువురు మహిళలు ఆలయాలతో పాటు, ఇళ్లలోనే శ్రావణమాస ప్రత్యేక పూజలు చేసుకున్నారు. లక్షీ ్మ కటాక్షం కరుణించాలని కోరుకుంటూ పూజ వ్రతం చేసుకున్నారు.

# పరిశీలిస్తున్న ఎంపీడీవో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి

*కారేపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త*

పంచాయతీలలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షి ంచే బాధ్యత గ్రామపంచాయతీ చేపడుతుందని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని గేట్ కారేపల్లి కమలాపురం ప్రధాన రహదారి ప్రక్కన నిర్వహించే మెగా వనమహోత్సవ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 4 మొక్కలను రహదారుల పక్కన నాటే విధంగా ప్రణాళికను రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్



ఆదేశానుసారం మండలాన్ని కేటాయించిన మొక్కలను నాటటమే కాకుండా వాటిని సంరక్షి ంచే బాధ్యతను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇళ్ల వద్ద ఖాళీ ప్రదేశాల్లో వనమాత్సవ సందర్భంగా మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలన్నారు. ఇటీవల జరుగుతున్న వాతావరణ ప్రతికూల పరిస్థితులకు ప్రధానంగా చెట్లు లేకపోవటమే కారణమన్నారు. పర్యావరణ కాలుష్యం అతి వేడి నుండి ఉపశమనం పొందాలంటే తప్పనిసరిగా చెట్ల పెంపకమే చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాల్లో ఖాళీ ప్రదేశాలు గుర్తించి చెట్లు నాటాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటేశ్వరరావు గేట్ కారేపల్లి పంచాయతీ కార్యదర్శి అనూష గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల కుంకుమార్చన

*కామేపల్లి,ఆగష్టు 8 ప్రభాతవార్త:*

శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు జరుపుకునే వరలక్షి ్మ వ్రతం ను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కామేపల్లి షిరిడి సాయిబాబా మంది రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వరలక్షి ్మ వ్రతం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వ ర్యంలో పూజారి తిరుమల రామాచా ర్యులు వరలక్షి ్మ వ్రత సంకల్పాన్ని చెపుతూ పూజను నిర్వహించారు ఈ కార్యక్రమంలో గునిగంటి వెంకటేశ్వర్లు, రామారావు, సత్యనారాయణ, దీవెల నరసింహారావు, కోటగిరి రాము, రమణ, మొండ్రు మురళి, రోహిత్, కురం రామ్ చరణ్, గునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొ న్నారు.

**పబ్లిక్ నోటీసు**

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా నాకు సంబంధించిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం 2332/2008 తేదీ 04.08.2008గల ఒరిజినల్ క్రయ దస్తావేజ్ ది 28.07.2025 నాడు గాంధీచౌక్ ఖమ్మంలోని జిరాక్స్ సెంటర్ నుంచి నా స్వగృహంనకు వచ్చుచున్నప్పుడు పోయినది. అందుకోసం ఎంత వెతికను దొరకలేదు. కావునా ఎవరికైనను పైన పేర్కొనబడిన దస్తావేజ్ దొరికినచో దయచేసి ఈ క్రింది చిరునామాకు అందచేయవలసినదిగా ప్రార్థన.

**ఇట్లు : కటికాల వెంకటేశ్వర్లు, ఇంటి నెం. 11-292, టిఎన్‌జీవోస్ కాలనీ, కరుణగిరి. ఖమ్మం, సెల్‌నెం. 89857 14906**

## భూభారతి ద్వారా మొట్టమొదటి పరిష్కారాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ స్థానంలో ప్రవేశపెట్టిన భూభారతి పథకం ద్వారా దుమ్ముగూడెం మండలంలోని ముగ్గురు వారసత్వ భూ సమస్యలకు మొట్టమొదటి సారిగా పరిష్కరించినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. ఇటీవల భూభారతి గ్రామసభలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలో నిర్వహించారు. గ్రామసభల్లో మొత్తం 701 ధరఖాస్తులు రాగా ... అందులో వారసత్వంగా పట్టాలు లేక సమస్యలు ఎదుర్కొంటున్న ముగ్గురి సమస్యలను దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు పరిష్కరించారు. రామారావుపేట గ్రామానికి చెందిన పొడియం వెంకటనర్సమ్మ, తాటి అప్పారావు, మంగువాయిబాడువాకు చెందిన కల్లూరి వెంకటమ్మలకు చెందిన వారసత్వ భూమి రిజిస్ట్రేషన్ నమోదుకు అధికారులు చర్యలు చేపట్టారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేశారు. భూభారతి ద్వారా వచ్చిన ధరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం భూ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్‌లు కల్లూరి వెంకటేశ్వరరావు, నర్సింహారావు, పలువురు రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.



## ఓటర్ల సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ సీపీయం నిరసన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సమగ్ర సవరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ,ఎంబి నర్సా రెడ్డి ,మాట్లాడుతూ... రాబోయే కొద్ది కాలంలో బీహార్‌లో జరుగుతున్నటువంటి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఏ విధంగా అయినా సరే అధికారాన్ని నిలుపుకోవాలని ఉద్దేశంతో అక్కడ అధికారంలో ఉన్నటువంటి ,బిజెపి ,ఎన్డీఏ, ప్రభుత్వం అనేక కుయుక్తులు కుట్రలు పన్నుతూ ఎన్నికల సంఘాన్ని పావుగా ఉపయోగించుకుంటూ ఎన్నికల్లో గెలుస్తూ వస్తోంది బీహార్ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోయారు అనే పేరుతో బడుగు బలహీన వర్గాల ఓట్లు మరియు ఒక మతానికి సంబంధించిన వారి ఓట్లు ఏకపక్షంగా తొలగిస్తూ సుమారుగా ఇప్పటికే 65 లక్షల ఓట్లను తొలగించడం జరిగిందని ఇది సరైన విధానం కాదని సిపిఎం పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. వెంటనే ఆ విధానాన్ని రద్దు పరచి గతంలో ఉన్న ఓటర్లందరినీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విధానాలను ఎండకడుతూ రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు వై.వెంకట్రామారావు, పట్టణ కమిటీ సభ్యులు, ఎన్.నాగరాజు, కోలగాని రమేష్, కోరాడ శ్రీనివాస్ ,ఎస్‌డి ఫిరోజ్, ఎస్.అజయ్ కుమార్,డి.రాఘవయ్య ,రవి, మురళీకృష్ణ ,నాగమ్మ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మొబైల్ కోర్టుకి రెగ్యులర్ మేజిస్ట్రేట్‌ని నియమించండి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఐలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం యూనిట్ స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ టూ ది గవర్నమెంట్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, మొబైల్ కోర్టు, భద్రాచలం కోర్టుకు రెగ్యులర్ మేజిస్ట్రేట్ లేనందున తక్షణమే రెగ్యులర్ మేజిస్ట్రేట్‌ని, సరిపడా సిబ్బందిని మరియు బడ్జెట్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ని కలిసి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) వినతిపత్రం ద్వారా సమస్యలను తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ రెగ్యులర్ మెజిస్ట్రేట్‌ను నియమించడం కోసం, బడ్జెట్ కేటాయించడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం.వి ప్రసాద రావు, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, భద్రాచలం యూనిట్ అధ్యక్షులు బండారు అరుణ్, ప్రధాన కార్యదర్శి పాయం రవివర్మ, కమిటీ సభ్యులు పేరాల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పేరాల నాగరాజు, పామరాజు తిరుమల రావు, ఎం.వి.రమణ, కోర్స కృష్ణార్జునరావు, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్షులు తెల్లబోయిన రమేష్, సభ్యులు అరికెల రవికుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా రక్షాబంధ వేడుకలు

భద్రాచలం ప్రభాతవార్త, 8 ఆగస్టు 2025 :

భద్రాచలంలోని స్థానిక క్రాంతి విద్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమతా శ్రీనివాస్ అధ్యక్షతన ఆనందంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలికలు తమ సహ విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షణ బంధనాన్ని గుర్తుచేస్తూ సోదరత్వాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మన భారతీయ సాంప్రదాయాలలో రాఖీ పండుగకు ఎంతో ప్రాధాన్యం ఉంది ఇది సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, భద్రతకు నిదర్శనం అని మన సాంప్రదాయాలలో ఎంతో గొప్పతనం ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆదివాసి దినోత్సవ వేడుకల విజయవంతానికి కృషి చేయాలి

**-ఏపీవో డేవిడ్ రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త,08 ఆగస్టు 25:



ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా అధికారులు, వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జయప్రదం అయ్యే విధంగా సంబంధిత గిరిజన ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులతో ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ ప్రకారము ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆదివాసి వంటకాలతో వారిని ఆనందింప చేసే విధంగా కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వచ్చే అతిధులకు మనమిచ్చే ఆతిథ్యంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సభ్యులకు సూచించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు వివిధ ఆదివాసి తెగల గిరిజనులతో ర్యాలీలు మరియు మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులతో పాటు ప్రజలకు ఆదివాసి వంటకాలతో భోజన సౌకర్యం కల్పించాలని సంఘ సభ్యులకు తెలిపారు. అలాగే వివిధ తెగల సాంప్రదాయానికి సంబంధించిన సాంస్కృతిక నృత్యాలు ఏర్పాటు చేసి కనువిందు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రతినిధులు పూణెం కృష్ణ, కుంజ ధర్మ, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పర్ణశాల ఆలయంలో నిత్య ఉచిత ప్రసాద వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దేవస్థానం నందు విచేయు భక్తుల సౌకర్యార్థమై వారికి ప్రతి శని, ఆదివారాలలో ఉచిత ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని, కానీ అట్టి ఉచిత అన్నప్రసాద వితరణను ప్రతి రోజు చేసే విధంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఇంచార్జ్ అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కూడా స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయబడునని, భక్తుల రద్దీననుసరించి ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు.




## పర్ణశాల దేవాలయంలో వైభవంగా సామూహిక లక్షకుంకుమార్చన



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రావణ మాసం 3వ శుక్రవారంను పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతం సందర్భంగా పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు వేంచేసి యున్న శ్రీ లక్ష్మి అమ్మవారికి మొట్టమొదటి సారిగా ఘనంగా సామూహిక లక్ష కంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ మహత్కార్యంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. భక్తులకు దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, పూలు, అమ్మవారి ఫోటోను అందించి సదరు కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులను కూడా భాగస్వాములను చేసి, అర్చక స్వాముల ఆధ్వర్యంలో వారిచే కంకుమార్చన చేయించారు. తదుపరి విశేష ప్రసాదమును నివేదన చేసి భక్తులు అందరికి వితరణ చేశారు.



## నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ఆదివాసీలందరూ తరలిరావాలి

**-మండల ఆదివాసి అధ్యక్షులు తాటి సత్యనారాయణ**



బూర్గంపహాడ్,ఆగస్టు 9 ప్రభాతవార్త:

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం బూర్గంపహాడ్ మండలం లో ఘనంగా నిర్వహించనున్నట్లు మండలం ఆదివాసీ అధ్యక్షులు తాటి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివాసీ దినోత్సవంని మండలం లో ప్రతీ ఆదివాసీ గ్రామ పంచాయతీ లో ఉదయం 8 గంటలకు ఆకుపచ్చని జెండా ఎగురవేసి ఆదివాసీల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కృష్ణ సాగర్ పంచాయతీలో మొదటిగా ఆదివాసీ జండా ఎగరవేసి తర్వాత భద్రాచలం క్రాస్ రోడ్ నుండి ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ గా బయలుదేరి ఉప్పు సాక పంచాయతీ లో నూతనంగా నిర్మించి నఆదివాసీ హక్కుల పోరాట యోధులు కొమరం భీమ్ విగ్రహా ప్రారంభోత్సవం చేసి పులమాలలు వేసి ఘనా నివాలులు అర్పించి ఆ మహనీయుల సేవలు స్మరించే కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ ప్రజాప్రతినిధులు,ఆదివాసీ నాయకులు,ఆదివాసీ ఉద్యోగవిద్యార్థి సంఘ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఐ స్వప్నని సన్మానించిన ఏఐవైఎఫ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర పోలీస్ శాఖ వారిచే భద్రాచలం పట్టణ ఎస్సై గంజి స్వప్న మూడు మెడల్స్ తీసుకున్న సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. భద్రాచలం లో గంజాయి డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడాలని కోరారు. రానున్న కాలంలో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధన పల్లి సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేని అశోక్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నారపొంగు యేసు పాల్గొన్నారు.

## ఇమామ్ మోజన్ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు...

**-రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మోజన్ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జూలై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మోజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లాలలోని వక్ బోర్డ్ ఇన్స్పెక్టర్లకు అందజేయాలన్నారు. కాగా అమీర్ ఖాద్రి మాట్లాడుతూ ఇమామ్,మోజన్ల ఇన్కమ్ సర్టిఫికెట్ అందజేయాలని మరిన్ని వివరాల కోసం అంజుమన్ ప్రెసిడెంట్ అమీర్ ఖాద్రి ని 8499882786 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిసార్,సయ్యద్ ఫైజుద్దీన్, జమాల్, హమీద్, బాబు జాని ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మంటప ఏర్పాటుకు భూమిపూజ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

కార్పోరేషన్ పరిధిలోని రైటర్బస్తీ గొల్లగూడెం త్రిమాత ఆలయ సమీపంలో డబ్ల్యూబీజీఆర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొని పందిరి గుంజ పాతారు. తొమ్మిది రోజుల పాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



## కాపు సీతాలక్ష్మీ ఇంట ఘనంగా వరలక్ష్మీ వ్రతం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని రామవరంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఇంట శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాలక్ష్మీ అమ్మవారికి, తులసి మాతకు విశిష్ట పూజలు నిర్వహించారు. విశిష్ట పూజల అనంతరం స్థానిక మహిళా ముత్తైదువులకు ఆకు,వక్క, పసుపు ,కుంకుమ, గాజులు పండ్లు పూలతో వాయనాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మీ కొత్తగూడెం పట్టణ మహిళలకు శ్రావణమాసం వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపారు. హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టత సంతరించుకున్నటువంటి, ముఖ్యంగా స్త్రీలు ఆచరించే ఒక ముఖ్యమైన వ్రతం వరలక్ష్మీ వ్రతమని, లక్ష్మీదేవిని నిష్టతో, భక్తి శ్రద్ధలతో విశ్వాసంతో పూజిస్తే భోగభాగ్యాలు కలుగుతాయని తెలిపారు.



## పంద్రాగస్టును పెద్ద ఎత్తున నిర్వహించాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

ఆపరేషన్ సింధూర్ విజయం అనంతరం మొదటి సారి వచ్చే ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం అని పెద్ద ఎత్తున నిర్వహించాలని బీజేపీ జాతీయ పార్టీ నిర్ణయం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం తీసుకోవటం జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆగష్టు 15 వరకు ప్రజల్లో దేశ భక్తిని రగలించటం ఆపరేషన్ సింధూర్ ద్వారా మన భారత్ ఆర్మీ చూపించిన తెగువ పరాక్రమం ధైర్య సాహసాలు యావత్ ప్రపంచం ప్రశంశించటం జరిగింది. మరొక్క సారి దేశ ప్రజలు ఆర్మీ జవాన్ లని కీర్తిస్తూ భారత దేశ ఐక్యతను మరోసారి చాటటానికి శుక్రవారం భద్రాద్రి జిల్లా బీజేపీ హర్ ఘర్ తిరంగా కార్యశాల పాల్వంచ నెహ్రూనగర్ మినీ ట్యాంక్ బండ్ శ్రీలక్ష్మీ లేక్ వ్యూ మినీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జిల్లా లో కార్యక్రమాలు ఇవ్వటం జరిగింది. ఈ నెల 11, 12న మండల జిల్లా కేంద్రాలలో తిరంగా ర్యాలీలు, 13 నుండి 14 వరకు స్వతంత్ర సంగ్రామం చారిత్రాత్మక ప్రదేశాలు చిహ్నాలు స్వతంత్ర వీరుల విగ్రహాలు ఉన్న ప్రదేశాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించడం అమరులు అయిన సైనికుల పోలీస్‌ల కుటుంబాలు సన్మానం ఇంటింటికి జాతీయ జండాలు పంపిణి ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగారవేయించటం దేశ విభజన జరిగిన ఆగష్టు 14న మోన ప్రదర్శన ఆగష్టు 15 న ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయటం తదితర కార్యక్రమాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లు అన్ని విజయవంతం గా నిర్వహించాలి అని శనివారం అన్ని మండల కేంద్రం లలో వర్క్ షాప్ నిర్వహించాలి అని మండల అధ్యక్షుల కి దిశా నిర్దేశం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు జీవీకే మనోహర్, రంగా కిరణ్, జల్లారపు శ్రీనివాస్ గొడుగు శ్రీధర్ పాల్వంచ అధ్యక్షులు రాపాక రమేష్ జిల్లా లోని మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.





## కోల్ ఇండియా కబడ్డీ పోటీల నిర్వహణపై సమీక్ష

రుద్రంపూర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

రానున్న కాలమంతా సింగరేణి యందు ఆటల పోటీల పండుగ ఉన్నది, కొత్తగూడెం ఏరియా పుట్టిన దగ్గర నుండి కూడా (స్పోర్ట్స్) లో కోల్ ఇండియా పోటీలు నిర్వహించలేదు. ఈ సంవత్సరం కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించుకునే అవకాశం మన సింగరేణికి వచ్చింది. కొత్తగూడెం ఏరియా క్రీడ ప్రదేశాలు, అత్యుత్తమ క్రీడాకారులకు కొదవలేదు కావున వారి సహకారాన్ని తీసుకొని ఈసారి కబడ్డీ పోటీలను మన కొత్తగూడెం నిర్వహించాలి అని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ, వివిధ ఆటల క్రీడాకారులు కోరుచున్నారని, కావున సింగరేణి యాజమాన్యం ఈ యొక్క కబడ్డీ పోటీలు నిర్వహించగలరని ఎండి రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు పాత యూనీఫామే కొనసాగించాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



సింగరేణిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు ప్రస్తుతం ధరిస్తున్న ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ వద్ద జరిగిన సమావేశంలో భూక్య రమేష్ మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్‌నే ధరిస్తున్నారని అన్నారు. ఖాకీ యూనిఫాం పట్ల నిజాయితీ ,నిబద్ధత, రక్షణ కలిసి ఉంటాయని ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించడం వల్ల మరింత బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థ బడా కాంట్రాక్టర్ ల సొంత పెత్తనాల వల్ల రంగులు మార్చి యూనిఫామ్లను అందించే పద్ధతిని విరమించుకోవాలని భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సింగరేణి సి అండ్ ఎండి ని త్వరలోనే కలుస్తామన్నారు. సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి యూనిఫామ్ నీ కాపాడుకుంటామని ఆయన అన్నారు . సింగరేణి సంస్థ మనుగడ కోసం రక్షణలో భాగంగా ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు చేస్తున్న సేవలు కష్టతరంతో కూడుకున్నప్పటికీ బాధ్యత కలిగిన కార్మికులుగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులను ఆయన అభినందించారు. సింగరేణి రక్షణకు సైనికుడిగా పని చేస్తున్న ఎస్ అండ్ పి సి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనిఫామ్ని అలవెన్స్ 6000 సింగరేణి యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,క్రాంతి ,రాజేందర్, రవి చందు ,గణేష్ ,భాస్కర్ మరియు ఎస్ ఎన్ పి సి సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## ఐడీవోసీలో రక్షాబంధన్ వేడుకలు...

**- కలెక్టర్‌కు రాఖీలు కట్టిన మహిళా న్యాయవాదులు**

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులు కలెక్టర్ జితేష్ వి పాటిల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠలకు రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, న్యాయవాది, జూనియర్ మహిళ న్యాయవాదులు ఆర్తి మక్కడ్, నకరికంటి ఉమా, యాస మోనిక, అరుణ లత, అలేఖ్య తదితరుల న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ జితేష్ వి పాటిల్, సబ్ కలెక్టర్ భద్రాచలంకు రాఖీ కట్టడం జరిగింది.

# ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడడానికే యాప్

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 8 – ప్రభాతవార్త:

ఆటో ప్రయాణికులకు, ద్విచక్ర వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడడానికే యాప్‌ను రూపొందించారని, అందరూ ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన రీ. నరేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ రైడ్ యాప్ పేరుతో యాప్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యాప్ వలన ప్రయాణికుల రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయాన్నారు. యాప్ నిర్వహణ రెండు నెలలు ఉచితంగా ఉంటుందని, నిర్వాహకులు అభినందనీయులని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు




కొత్వాల, కాంగ్రెస్ నాయకులను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు యాప్ నిర్వాహకులు నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సిపిఐ నాయకులు ఇరుకులపాటి సుధాకర్, బొల్లం కిరణ్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, గంధం నరసింహారావు, పులి సత్యనారాయణ, అజిత్, రమేష్, వేణు, ఆరిఫ్, సాయి, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 – ప్రభాతవార్త:



మండలంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో శుక్రవారం ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు






నిర్వహించారు. డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులను రెండోవ పిఆర్సీలోకి చెర్చాలి

## - 19న ములకలపల్లిలో జరిగే గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్

ములకలపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ కార్మికులను రెండోవ పిఆర్సీ లోకి తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, సిఐటియు నియోజకవర్గ కన్వీనర్ పిట్టల అర్జున్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ములకలపల్లి సిఐటియు కార్యాలయంలో చిక్కుల శ్రీను అధ్యక్షతన జరిగిన తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు ప్రజలు వాడుకొని పడేసిన వ్యర్థాలను మురికి వాడలు, కాలువలను బయటకు తరలించే సమయంలో కార్మికులకు రక్షణ కిట్లు లేకపోవడంతో కార్మికులు అనేక అంటువ్యాధులు బారినపడే అవకాశం ఉందని, కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనంతో కూడిన ఆదివారం, పండగ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులవలే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో ప్రభుత్వాలు మారినప్పుడికి గ్రామ పంచాయతీ కార్మికుల బ్రతుకులు మారలేదని కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని లేని యెడల విడతల వారిగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరణించిన ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడికి కార్మిక 10 లక్షల ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా చిక్కుల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శిగా గంట శ్రీనివాసలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 18 మందిని మండల కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, గంటా శ్రీనివాసరావు, కారం రాజ్కుమార్, వర్క రుక్మధరావు, వగ్గేల దారయ్య, కుంజా రాజు, మేకల రమేష్, దుబ్బ భాస్కర్, చనగాని వెంకన్న, కుంజా శ్రీను, కృష్ణ, పొక్కిలి నరేష్, గడ్డం రాజు, పసుపులేటి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ధార్మికత తోనే సమాజ సంస్కరణ సాధ్యం

## - జేఐహెచ్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాలీద్ ముబష్షీరుల్ జాఫర్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 – ప్రభాతవార్త:

జవాబుదారీతనం తోనే ఉత్తమ శాంతియుత సత్ సమాజ నిర్మాణం,భౌతిక వాద దృక్పథంతో నేడు సమాజంలో మానవతా విలువలు మంట కలిసి పోతున్నాయి అని జమాతే ఇస్లామి హింద్, తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షీరుల్ జఫర్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలంలోని మధువన్ కన్వేషనల్ హాల్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం ఎంతగా అభివృద్ధి చెందిన సమాజం లో చెడులు కూడా అంతే వేగంగా సమాజం వినాశనం వైపు అడుగులేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంచి నీళ్ళు లభించడం చాలా కష్టం. కానీ మద్యం ఏరులై పారుతుంది. వివాహ బంధాలు విచ్చిన్నం అవుతున్నాయి. ఆన్లైన్ వ్యవస్థ నేడు యువతను చెడు నడత వైపు అడుగులేస్తుందని. స్వాతంత్ర్య వచ్చి 78



సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ 80 శాతం మంది పేదరికం లో ఉండడం సిగ్గుపడాల్సిన విషయం.. దీనికి కారణం ప్రజా సేవ పేరుతో నేడు రాజకీయ నేతలు అధిక శాతం ధనవంతులే. స్వార్థ పరులే, రాజ్యమేలుతున్నారని. జమాతే ఇస్లామి హింద్ కార్యకర్తలు సమాజ సంస్కరణ కోసం కృషి చేయాలని కోరారు. దేవుడు ఉన్నాడు అని ఆయన ఒక్కడని నమ్మే ముస్లింలు కుల మతాలకు అతీతంగా సమాజం లోని చెడును దూరం చేయడం కోసం కృషి చేయడమే నిజమైనా దైవ భక్తి అని అన్నారు. సమాజం లోని ప్రతి రంగంలో ముఖ్యం గా పేదరికానికి దిగువ నున్న వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఫహీముద్దీన్, జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు షారుఖ్ యజ్దానీ, జహంగీర్ షరీఫ్, రబ్బానీ, అబ్దుల్ బాసిత్, ఆబీద్ , షెహనాజ్, సఫూరా, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసి,దళిత,పేద రైతులపై ఎలాంటి హక్కులు లేని ఫారెస్ట్ వారు పిడి యాక్ట్ కేసులు విరమించుకోవాలి...

పాల్వంచ టౌన్, ఆగస్టు 8 – ప్రభాతవార్త:



న్యూడెమోక్రసీ దమ్మపేట మండలం నాగుపల్లి 254 సర్వే నెంబర్ గల భూదాన బోర్డుగా పరిధిలో ఉన్న భూమిలోకి అక్కడ ఉన్న గ్రామస్తులు ఆదివాసీలు,దళితులు,మహిళలు సాగు చేసుకుందామని వెళ్లిన వారిపై ఎలాంటి హక్కులు లేని ఫారెస్ట్ వారు బూతులు తిడుతూ విచక్షణ రహితంగా వ్యవహరించి, ఇంట్లో ఉన్న సామాగ్రి చిన్న బిన్నం చేస్తూ వారిని బయటకు లాగి వేస్తూ బండ్లు తీసుకెళ్లి ఫారెస్ట్ ఆఫీసులో పెట్టుకోవడం లాంటి చర్యలను మానుకోవాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామకృష్ణకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరీ మధు మాట్లాడుతూ... 20054 సర్వే నెంబర్ భూదాన భూమి అని దానిమీద పూర్తి హక్కులు భూదాన బోర్డ్ కే ఉంటాయని ఇప్పటికే బోధన బోర్డు 19 మందికి సభ్యత్వం కల్పించిందని అయినా ఇక్కడ గ్రామ పేదలు దళితులు మహిళలు వెళ్లి సాగు చేసుకుందామనుకుంటుండగా ఫారెస్ట్ వారు ఎలాంటి హెచ్చరిక లేకుండా సమాచారం ఇవ్వకుండా మహిళలని చూడకుండా విచక్షణ రైతంగా వ్యవహరించడాన్ని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని వారు అన్నారు పైగా దొంగే దొంగ అన్న చందంగా ఫారెస్ట్ వారు చెట్లను నరికారని ఈ భూమి ఫారెస్ట్ వారిదని దొంగ కథనాలు సృష్టిస్తూ పామర్తి లక్ష్మయ్యతో పాటు మరో ఆరుగురు పై పీడీ యాక్టు నమోదు చేశారు. ఇది చాలా దుర్మార్గమని వారు అన్నారు. నాగుపల్లి ప్రజలు కూడా సమాచారం చట్టం కింద ఆ భూమి యొక్క పూర్తి సమాచారం సేకరించినాకనే పేదలు ఆ భూమిలోకి వెళ్లారని అవి చెప్పినా గాని ఫారెస్ట్ వారు వినకుండా బెదిరిస్తున్నారని గ్రామాల మీద దాడులు చేస్తున్నారని ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ఫారెస్ట్ ఆఫీసుకు తీసుకెళ్లి ప్రజలను నిర్బంధించి రోజూ తరబడి కూర్చోబెడుతున్నారని ఈ పద్ధతి మార్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీకి జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఉమర్,ములకలపల్లి దమ్మపేట మండల కార్యదర్శి కుంజా కృష్ణ నాయకులు, నాగరాజు, ఆదినారాయణ, రాఘవలు, లక్ష్మయ్య, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరపాలి

ములకలపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆలిండియా ఎరుకుల ఎంప్లాయిస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గరికె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు ఘనమైన చరిత్ర ఉందని ఎరుకలు ఆదివాసీలుగా ఎలా మారారన్నది నాయకులకు వివరించారు. ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలైన ఎరుకలందరూ ఈ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పండుగలా జరుపుకోవాలన్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం జెండా ఆవిష్కరణలు చేయాలని, ఆదివాసీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గరికె యాదగిరి, గరికె వెంకటేశ్వర్లు, పొన్న వెంకటేశ్వర్లు, గరికె నాగేశ్వరరావు, కృష్ణ, మొగిలి ప్రకాష్, బొజ్జగాని నరేష్, గరికె రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అద్భుత రాఖీ ప్రదర్శన

ప్రభాతవార్త ముదిగొండ :

రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక యడవల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలోనే వారు భారీ రాఖీ ఆకారాన్ని సమూహ రూపకల్పన ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి,అలంకరణలతో రాఖీ రూపాన్ని రూపొందించారు. కొంతమంది విద్యార్థులు రాఖీ మధ్య భాగాన్ని, మరికొందరు దాని తీగల ఆకారాన్ని ప్రతిబింబిస్తూ, మైదానంలో ఆకర్షణీయమైన రూపకల్పనను చూపించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆసక్తిగా వీక్షించారు. "విద్యార్థుల ఐక్యత, సమన్వయం, సృజనాత్మకతకు ఇది ఒక మంచి ఉదాహరణ" అని పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.రాఖీ పండుగ సోదర సోదరీల మధ్య ఉన్న ప్రేమ, రక్షణ, పరస్పర గౌరవాన్ని గుర్తు చేస్తుందని, సమాజంలోని ప్రతి ఒక్కరిని బంధించే పండుగగా నిలుస్తుందని ఈ కార్యక్రమం ద్వారా సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. మల్ల, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి..

- ఆదాని, అంబానీకి దోచిపెటుతున్న పాలకులు..
- రైతు కూలీలకు గిట్టుబాటు ధర కల్పించండి...
- కార్మికులకు శ్రమకు తగిన వేతనలు చెల్లించాలి..
- వ్యవసాయ కార్మిక చట్టాలను అమలు చెయ్యాలి...
- వ్యవసాయ కార్మిక నాలుగో మండల మహ సభలో

సత్యనారాయణ

చింతకానీ ప్రభాతవార్త ఆగస్టు 8 :



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అందించాలని రైతు సంఘం జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ తెలిపారు. మండల రాయల వీరయ్య భవన్లో ఏర్పాటుచేసిన వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో మండల మహాసభను శుక్రవారం నిర్వహించారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బడ కార్పొరేట్ సంస్థలు నడిపే ఆదాని, అంబానీలకు వైపే దేశ సంపదని వారికి దోచిపెట్టడం కాదనీ దేశానికి అన్నం పెట్టే రైతు కూలీలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోగా పూర్తిగా నష్టపోయే పరిస్థితికి దిగజారుస్తున్నారని వారు తెలిపారు అంతేకాకుండా రైతు కూలీలకు వారికి ఉన్నటువంటి చట్టాలను రద్దు చేస్తూ, శ్రమకు తగిన వేతనాలు చెల్లించకుండా వారిని శ్రమ దోపిడీ చేస్తూ మూలిగే నక్క పై తాటికాయపడిన చందం గా ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు, రైతు కూలీలకు చట్టాలను అమలు చేసి వారికి గిట్టుబాటు ధరలు కల్పించి రైతు కూలీలకు ఉన్నటువంటి చట్టాలను మెరుగుపరుస్తూ జీవోలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చింతకాని బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, లింగం కోటేశ్వరరావు,గద్దం కోటేశ్వరరావు ఆలస్యం రవి కాటబత్తి వీరబాబు, నున్న సత్యం,చెరుకుపల్లి సుందరం, గార్లపాటి నారాయణ, పంగా గోపయ్య , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మూడు వేయిల టన్నులు యూరియా దిగుమతి...

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 8:



యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని ఎటువంటి కొరత లేదని రైతన్నలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ సంచాలకులు డి పుల్లయ్య తెలిపారు మండల పరిధిలోని పందిళ్ళపల్లి రేకు పాయింట్ నందు క్రిభకో యూరియా పంపిణీ చేశారు ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ క్రిబుకో కంపెనీకి సంబంధించిన యూరియా మూడు వేయాల ఒక టన్ను దిగుమతి రావడం జరిగిందని దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాకు 1501 టన్ను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 14 00 టన్నులు సిఆర్పి ఖమ్మం కు 100 టన్నులు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు రైతులు ఆయా ప్రాంతాల్లో యూరియా ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోములపల్లి మానస రేకు పాయింట్ టెక్నికల్ ఏవో పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

### న- హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్

కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

పామాయిల్ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తు ప్రోత్సాహకాలు అందిస్తుందని ఖమ్మం జిల్లా ఉద్యానవన శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.వి మధుసూదన్ స్పష్టం చేశారు. కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ పరిధిలోని దారుగా బంజరు లో పామాయిల్ పంటల సాగు తో పాటు మిర్చి పంటల నర్సరీలను పరిశీలించారు. దారుగా బంజరులో ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ నర్సరీ, సాయి మణికంఠ, నర్సరీలలో ఉన్న మిర్చి నారు మొక్కలను జాయింట్ డైరెక్టర్ మధుసూదన్ పరిశీలించారు. ఈ నర్సరీలో సాగు చేస్తున్న మిర్చి మొక్కలు మంచి నాణ్యతతో ఉన్నాయని చెప్పారు. నర్సరీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో సాగు చేస్తున్న పామ్ ఆయిల్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మధుసూదన్ విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 34,000 ఎకరాల్లో పామాయిల్ తోటలు సాగులో ఉన్నాయని, ఈ ఏడాది మరో 14,500 ఎకరాలు పామాయిల్ తోటలు సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పామాయిల్ తోటలు సాగు చేసే రైతులకు ఎకరానికి 50వేల రూపాయల వరకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో నాలుగు ఏళ్ల పాటు అందిస్తుందన్నారు. మొక్కల కొనుగోలుకు రూ.11600, డ్రిప్ ఇరిగేషన్ కు 22 వేల రూపాయలు, అంతర్ పంట సాగు కోసం మరో 16 వేల ఎనిమిది వందల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ్ము పామాయిల్ సాగులో అంతర్ పంటల



ద్వారా ఏడాదికి 30 నుండి 40 వేల రూపాయల వరకు రైతుకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని జెడి మధుసూదన్ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పామయిల్ పంటకు మంచి భవిష్యత్తు, మంచి ధర వస్తుందన్నారు. పామాయిల్ కు జిల్లాలోనే ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం, వేంసూరు మండలంలో కల్లూరు గూడెం, వైరా మండలంలోని గుబ్బగుర్తిలో పామాయిల్ ప్లాంట్లు రైతులు పామాయిల్ గెలలను సమీపంలోని ప్లాంట్లకు తరలించే అవకాశం ఉందని, గ్రామాల్లోనే కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మధు సూదన్ చెప్పారు. ప్రభుత్వం, గోద్రెజ్ కంపెనీ సౌజన్యంతో పామాయిల్ మంచి మార్కెట్, డిమాండ్ ఉంటుందన్నారు. ఈ ఏడాది మిర్చి సాగు గణనీయంగా తగ్గి అవకాశం కనిపిస్తుందన్నారు. మిర్చి పంటకు నల్ల తామర, తెల్ల దోమ సోకడం ద్వారా గణనీయ స్థాయిలో దిగుబడి తగ్గుతుండటంతో రైతులు ఏడాది ఇతర పంటల వైపు మళ్లే అవకాశం ఉందన్నారు. మిర్చి పంటకు ఎకరానికి 20 నుండి 22 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తేనే రైతుకు లాభదాయకమని అదేవిధంగా ఖర్చు కూడా ఎకరానికి లక్షకు పైగా ఉంటుందన్నారు. ఏడాది మిర్చి పంట తొమ్మిది వేల నుండి పదివేల వరకు, విధంగా జెండా పాట గరిష్టంగా 13000 రూపాయలు ఉంటుందని దీంతో రైతుకు నష్టం వచ్చిందన్నారు. మిర్చి, పామాయిల్ పంటలు అంతర్జాతీయ మార్కెట్ ను కలిగి ఉంటాయని, ధరలు ఎప్పటికప్పుడు హెచ్చుతగ్గులకు లోను అవుతుంటాయని అన్నారు.

## 34వ సౌత్ జోన్ మీట్‌లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించిన ఐటిడిఏ పీవో

భద్రాచలం, ప్రభాతవార్త :



కృషి, పట్టుదల విజయం సాధించాలని తపన ఉంటే సాధ్యం కాని పనులను కూడా సులభంగా నెరవేర్చవచ్చని అలాగే క్రీడలలో కూడా గెలుపోటములు అనేది మనసులో పెట్టుకోకుండా విజయం కొరకే పోరాడితే తప్పకుండా విజేతల మవుతామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో హనుమకొండలో జరిగినటువంటి 34వ సౌత్ జోన్ మీట్ లో రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలానికి చెందిన బట్ట ప్రసాద్ కుమార్తె బట్ట వృద్విక జావలిన్ త్రో లో రెండవ స్థానం, మరియు ఎస్కే మస్తాన్ వల్లి కుమార్తె ఎస్.కె.అమీన్ 100 మీటర్ హ్యాండిల్స్ లో రెండవ స్థానం మరియు జావ్ లెన్లో రెండవ స్థానంలో గెలిచి పథకాలను సాధించిందని అందుకు ఈ బాలికలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కోచులను మరియు బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ బాలికలను స్ఫూర్తిగా తీసుకొని తోటి పిల్లలు కూడా వారికి ఇష్టమైన క్రీడలలో ప్రత్యేక శిక్షణ తీసుకొని అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి భద్రాచలానికి మరియు మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని అన్నారు. అనంతరం ఐటిడిఏ పిఓ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుంజ ధర్మ, పూణేం కృష్ణ, గుండు శరత్, కనితి రాద, కోడి శ్రీదేవి, మీడియం నాగమణి కోచులు జున్ను, గిరి ప్రసాద్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంలో శాస్త్రోక్తంగా శ్రావణ శుక్రవారం పూజలు



- నేటితో కుంభసంప్రోక్షణతో ముగియనున్న పవిత్రోత్సవాలు
- రేపు సీతారాముల నిత్యకళ్యాణాలు పునఃప్రారంభం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారు అమ్మవారిని ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఉత్సవ మూర్తిని అలంకరించి భక్తుల జయజయ ధ్వానాలు, మేళతాళాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులు చేశారు. అర్చకస్వాములు సహస్రనామ కుంకుమార్చన క్రతువును వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వద్ద ముందుగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవనం, సహస్రనామాలతో కుంకుమార్చన గావించారు. అదేవిధంగా పూజలో పాల్గొన్న మహిళా భక్తులకు జాకెట్ ముక్క, అమ్మవారి చిత్రపటం, కుంకుమ, ప్రసాదం వితరణ గావించారు. ఈ క్రతువులో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పాల్గొన్నారు.

**- నేటితో కుంభసంప్రోక్షణతో ముగియనున్న పవిత్రోత్సవాలు**

భద్రాచలం దేవస్థానంలో ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన పవిత్రోత్సవాలు నేడు కుంభసంప్రోక్షణతో ముగియనున్నాయి. పవిత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం యాగశాలలో ఉదయం,సాయంత్రం నిత్యహవనం వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా అర్చకస్వాములు నిర్వహించగా శనివారం నవకలశ స్నపనం, నిత్యహవనం, సాయంకాలం నిత్యహవనం, పూర్ణాహుతి, పవిత్రాధివాసం, పవిత్ర ఉద్వసన, కుంభ సంప్రోక్షణ నిర్వహించనున్నారు. దీంతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. అదేవిధంగా స్వామి వారికి దర్బారుసేవ, వెండి రథసేవలు కన్నులపండుగగా నిర్వహించారు. పవిత్రోత్సవాల దృష్ట్యా నిత్యకళ్యాణలను తాత్కాలికంగా వాయిదా వేయగా రేపు శ్రీస్వామి వారి నిత్యకళ్యాణాలు పునఃప్రారంభం కానున్నాయి.





# ఏజెన్సీ వాసుల 'హృదయం' ఇక పదిలం...

- రేపు కొత్తగూడెం రానున్న కార్డియాలజిస్టు డాక్టర్ వి.సూర్యప్రకాశరావు
- పూర్తి సహకారం అందిస్తున్న కొత్తగూడెం ఐఎంఏ ప్రతినిధులు
- ఏజెన్సీ ప్రాంత వాసులకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం
- మంచితనానికి మారుపేరుగా నిలిచిన డాక్టర్ సూర్యప్రకాశరావు
- జిల్లా వాసులకు ఉచితంగా గుండె సంబంధిత మెగా ఆరోగ్యశిబిరం

కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



ఆయనకు ఎప్పుడు ఏజెన్సీ ప్రాంతాల్లో సర్వీస్ చేయాలనే తపన ఉంటుంది... తనకు ఉన్నదాంట్లో నిరుపేదలకు సాయం చేయాలనే గుణం ఆయనది... గతంలో తాను పనిచేసిన ఊరిని మర్చిపోకుండా రుణం తీర్చుకుందామని... ఎంతోకొంత ఈ ప్రాంతానికి తిరిగి ఇద్దామని మళ్లీ వస్తున్నారు... ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు లక్షలు వెచ్చించి వైద్యం చేయించుకునే స్థోమత లేనందున వారికి ఉచితంగా హృదయ సంబంధిత వ్యాధుల వైద్య పరీక్షలు ఉచితంగా అందించేందుకు కొత్తగూడెం గడ్డపై రానున్న డాక్టర్ వీ.సూర్యప్రకాశరావు... సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో 1990-91 సంవత్సరంలో ఎండీ జనరల్ మెడిసిన్‌గా విధులు నిర్వహించారు. కొన్ని రోజులు సింగరేణిలో పనిచేసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఆ సమయంలో అత్యవసరమైన కార్డియాలజిస్టు చదువులు చదివి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అప్పటి నుంచి ఆయన ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ... వారి అనారోగ్య సమస్యలను సామరస్యంగా విని.. దానికి పేషెంట్లు కంగారు పడకుండా నిదానంగా వారికి అర్థమయ్యేలాగా.. ఎంత పెద్ద కష్టమైన విషయాన్నైనా సరే తన మాటలతో చెప్పడంతో ఆ మాటలోనే సగం రోగం నయం అయిపోతుందని పలువురు చెప్తున్నారు. ఎవరైనా సరే ఎంత ఖంగారులో ఉన్నా సరే వారి టెన్షన్‌ను అర్థం చేసుకొని మంచితనంగా మాట్లాడి వైద్యం అందించడంలో ఆయన దిట్ట. అందరి ప్రశంసలు అందుకుంటున్న డాక్టర్ వీ.సూర్యప్రకాశరావు ఇప్పుడు ఈ నెల 10వ తేదీన ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి వస్తున్నారు. తన సొంత ఖర్చులతో వైద్య సేవలు అందించేందుకు సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని దాన్ని ఆచరణలో పెట్టారు. దానికి తోడు కొత్తగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పూర్తి సహకారం అందించి తగిన ఏర్పాట్లు చేసింది.




**- ఏజెన్సీ ప్రాంత వాసులకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం...**

ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ వి.సూర్యప్రకాశరావు 1990-91 సంవత్సరంలో కొత్తగూడెంలోని సింగరేణి కార్పోరేట్ ప్రధాన ఆస్పత్రిలో ఎండీ జనరల్ మెడిసిన్‌గా విధులు నిర్వహించారు. కొంత కాలం విధులు నిర్వహించిన తర్వాత ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. వైద్య రంగంలో అతి కీలకమైన కార్డియాలజిస్టు కోర్సును పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన హస్తవాస్తు వల్ల తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల నుంచి కూడా రోగులు వచ్చి ఆయన వద్ద వైద్యం పొందుతున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థలోని 11 ఏరియాలకు చెందిన సంబంధించిన గుండె సంబంధిత కార్మికులు, కేటీపీఎస్, బీపీఎల్ ఉద్యోగుల హృదయ సమస్యలకు సంబంధించిన ఆయనే చికిత్స అందిస్తున్నారు. అదే విదంగా సౌత్ ఆఫ్రికా సొమాలియా నుంచి కూడా ఎక్కువగా వస్తుంటారు. అప్పట్లో హైదరాబాద్ మొత్తంలో ఇద్దరు ముగ్గురు మాత్రమే కార్డియాలజిస్టులు ఉండేవారు. అలాంటి సమయంలో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించారు. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, భద్రాచలంలో చాలా వరకు ఆయన పేషెంట్లు ఎక్కువగా ఉన్నారు. ఎంత మంది కార్డియాలజిస్టులు వచ్చినా కానీ ఆయన హస్తవాస్తు వల్ల చాలా మంది పేషెంట్లు ఉన్నారు. తన సొంత ఖర్చులతో కొత్తగూడెం ఐఎంఏ పూర్తి సహకారం అందిస్తుంది. ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కృష్ణలు సహకరిస్తున్నారు.

**- జిల్లా వాసులకు ఉచితంగా గుండె సంబంధిత మెగా ఆరోగ్య శిబిరం...**

భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ జిల్లా వాసులకు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొత్తగూడెం కేసీవోఏ క్లబ్ వేదికగా ఉచిత గుండె సంబంధిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నారు. ఇందుకోసం తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మెగా ఆరోగ్య శిబిరంలో ఈసీజీ, 2డీ ఎకో, జీఆర్‌బీఎస్, లిపిడ్ ప్రొఫైల్, బీపీ, కన్సల్టేషన్ సేవలు ఉచితంగా అందించనున్నారు. ముఖ్య అతిథులుగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులతో పాటు ప్రత్యేక అతిథులుగా డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సీఆర్‌పీఎస్ కృష్ణ, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు పాల్గొని ప్రారంభించనున్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ రహిమున్నీసా బేగం మెరుపు దాడులు

- 30కు పైగా పానకం డ్రంప్‌లు,తయారీ సామాగ్రి ధ్వంసం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత వారం రోజులుగా తెలంగాణ,ఆంధ్రా సరిహద్దుల్లో రెండు రాష్ట్రాల అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ రహిమున్నీసా భేగం విస్తృత తనిఖీలు చేపట్టారు. పెద్ద మొత్తంలో పానకం డ్రంప్‌లు,సారా తయారీ సామాగ్రి ధ్వంసం చేశారు. వివరాలలోకి వెళితే ... శుక్రవారం భద్రాచలం అబ్కారీ శాఖ సిఐ రహిమున్నిసాబేగం బృందం ఆంధ్రా,తెలంగాణ సరిహద్దుల్లో మెరుపు దాడులు నిర్వహించి సుమారు 30కు పైగా పానకం డ్రమ్ములు, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి దగ్ధం చేశారు. ప్రజలు ఎవరు హానికర గుడుంబా సేవించవద్దు అని సూచించారు. తరుచూ దాడులు నిర్వహిస్తూనే ఉంటామని, తయారి అమ్మకాలు చేసే వారు పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్ల బాబు, వీరబాబు వారి సిబ్బంది వెంకట్‌లు పాల్గొన్నారు.






## ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవం

### - సభ్యులుగా కే.రామ్ నారాయణ, నలజాల వెంకటరావు

**ప్రభాతవార్త ఖమ్మం :**

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక గురువారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఏకగ్రీవంగా జరిగింది. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు, యూనియన్ సీనియర్ నాయకులు, ఆంధ్రజ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావు గారు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శుక్రవారం జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో జిల్లా నుండి రెండు నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఐజేయు నూతన సభ్యులను జెడ్పీ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో సంఘ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంఘాన్ని బలోపేతం చేయడం కోసం మరింతగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఐజేయు నూతన సభ్యులు నలజాల వెంకటరావు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్లో తనకు అవకాశం కలిగించడం పట్ల జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నిర్మాణం కోసం, జర్నలిస్టుల



సమస్యల పరిష్కారం కోసం జాతీయస్థాయిలో తన వాని వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైస పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు, ఖమ్మం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఖమ్మం సిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి , కోశాధికారి ఏలూరీ వేణుగోపాలరావు, వేదగిరి శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఆలస్యం అప్పారావు, చెరుకూరి గోపాలరావు, మేడి రమేష్, డెస్క్ జర్నలిస్టు నాయకులు పోటు శ్రీనివాస్, గోసుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఐజేయు నూతన సభ్యులను శాలువాలతో సత్కరించి బొకేలతో అభినందనలు తెలిపారు.

## నేడు నెల నెలా ..వెన్నెల కార్యక్రమానికి హాజరుకానున్న సినీ దిగజం తనికెళ్ల భరణి



**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు 7 8 9 10 తేదీలలో ఖమ్మంలో జరుగుతున్న విషయం విదితమే ఈ కార్యక్రమానికి రంగస్థల , సినీ నటుడు, రచయిత , దర్శకులు తనికెళ్ల భరణి 9వ తేదీ అనగా నేడు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నకు హాజరవుతారని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు 9వ తేదీ శనివారం సాయంకాలం 6 గంటలకు నాటిక పోటీలు ప్రారంభమవుతాయని అన్నారు మొదటి ప్రదర్శనగా "ఐ ఏట్ ఇండియా" రెండవ ప్రదర్శనగా "విడాకులు కావాలి" మూడవ ప్రదర్శనగా "ఇది రహదారి కాదు " నాటికి ప్రదర్శనలు ఉంటాయని ప్రేక్షకులు కళాకారులు కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కళా క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం

### - తుమ్మల యుగేందర్

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త:**




భక్త రామదాసు కళా క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. నెలనెలా వెన్నెల ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల నాటికల పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు సజీవ దృశ్యాలైన నాటకాలను ప్రోత్సహించాలని కోరారు నాటకాల ప్రదర్శనలో కళాకారులు ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను రంజింప చేసిందన్నారు. కార్పోరేటర్ కమ్మర్తపు మురళి మాట్లాడుతూ ఆదర్శిస్తున్న నాటకాలను ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్ళను ఆయన అభినందించారు నాటకాలను ప్రోత్సహించేందుకు పారితోష్కారాలు అందజేస్తున్న వారిని ఆయన కొనియడారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం నడపడం అంటే అది




ఒక నెల నెల వెన్నెల బృందానికి సాధ్యమని వారి కమిట్మెంట్ చాలా గొప్పదని ప్రారంభం నుండి ప్రజానాట్యమండలి, ఖమ్మం కళాపరిషత్ ఆధ్వర్యంలో ప్రస్తుతం అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ ఈ మూడు సంస్థల ఆధ్వర్యంలో 96 నెలల పాటు కొనసాగటం అంటే సామాన్యమైన విషయం కాదని ఎంతో అంకిత భావం ఉంటే తప్ప ఇది సాధ్యం కాదని అది బృందానికి మాత్రమే సాధ్యమైందని కొనియాడారు యుగంధర్ గారు హామీ ఇచ్చినట్టు తుమ్మల గారితో ఈ థియేటర్ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని అన్నారురెండవ రోజు ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి ఈ జ్యోతి ప్రజ్వలన శ్రీమతి చెరుకూరి వనశ్రీ రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగిని కాటంనేని వీరభద్రరావు కాటమనేని రమేష్ సంపత్ తిరుమల చార్యులు వేల్పుల విజేత అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్ డాక్టర్ నాగబత్తిని రవి మోటమర్రి జగన్మోహన్రావు నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ యాంకర్ రవీందర్ తదితరులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య కళా భారతి కరీంనగర్ వారి సమర్పించిన ఖరీదైన జైలు నాటిక, మైత్రి కళానిలయం విజయవాడ వారి సమర్పించిన బ్రహ్మ స్వరూపం నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేశాయి .

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 08, ప్రభాతవార్త :**



కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, గోడౌన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆర్.అండ్ బి. అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా, గోడలలో నీరు ఇంకకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఏం. ఏ. రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఈఈ లలిత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

### - భక్తి ప్రపత్తులతో అమ్మవారికి పూజలు

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త:**



తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం నాడు ఖమ్మం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వరలక్ష్మీవ్రతం మహిళలకు మంగళప్రదమైందీ, శుభదాయకమైందీ. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మివ్రతం జరుపడం అనావాయితీ. ముత్తయిదువులందరూ ఈ నోమును భక్తిశ్రద్ధలతో నోచుకున్నారు. వరలక్ష్మిదేవి, స్త్రీలకు సకలసంపదలూ ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు. పూజ కార్యక్రమం అనంతరం సాయంత్రం ఇరుగు పొరుగు ముత్తయిదువులను పేరంటానికి పిలిచి కాళ్ళకు పసుపు రాసి నుదుట



కుంకుమను పెట్టి నానబోసిన సెనగలతో పాటు తాంబూలం ఇచ్చి అక్షింతలు ఇచ్చి నమస్కరించి ఆశీర్వాం పొందారు. ఈ వ్రతాన్ని భక్తిప్రపత్తులతో మహిళలు తమ గృహలలో నిర్వహించుకున్నారు. ఖమ్మం పట్టణంలోని వాసవీకన్యకపరమేశ్వరి దేవాలయం, భ్రమరంబ సమేత గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం. వేంకటేశ్వరస్వామి, అరుణచల కనకదుర్గా దేవాల యం. లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం తదితర దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు.

## న్యాయవాదుల క్రికెట్ పోటీలు

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** స్వాత్రంత్ర దినోత్సవ సదర్భంగా న్యాయవాదుల ఆటల పోటీ లో బాగాంగా ఖమ్మం టేకులపల్లి లో ఉన్న పొదిల బిక్షమయ గ్రౌండ్ లో శుక్రవారం ఉదయం జరిగిన క్రికెట్ పోటీలో మూడు జట్లు పోటిపడగా కొప్పుల కృష్ణ జట్టు, వెల్పుల సురేష్ జట్టు, వరుణ్ నాయక్ జట్టు లు పోటీ లో పడినాయి. వేల్పుల సురేష్ జట్టు పై కొప్పుల కృష్ణ జట్టు విజయం సాధించింది, రేగళ్ల రాకేష్ ఈ పోటీలో 7 సిక్స్ లు కొట్టి తన ప్రతిభ కనబరిచి[illegible] గెలుచుకొన్నాడు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ గద్దల. దిలీప్ కుమార్ స్పోర్ట్స్ సెక్రటరీ కే వి వి లక్ష్మి సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయవాద క్రీడాకారులు పాల్గొన్నారు

## 12న జాబ్ మేళా నిర్వహణ

### - జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 08, ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో హోమ్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 12న మంగళవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో హోమ్ కేర్ లో హోమ్ కేర్ నర్సులు (30) ఖాళీలకు గాను జిడిఏ., ఎంపిహెచ్ డబ్ల్యూ., డిపిహెచ్ఎంఏ., జిఎన్ఎం. అర్హాత గల వారు, నర్సింగ్ సూపర్వైజర్ (2) ఖాళీలకు గాను జిఎన్ఎం., పీబిఎస్సి., బీఎస్సీ/ఎంఎస్సీ నర్సింగ్ అర్హాత గల వారు, బయో మెడికల్ ఎగ్జిక్యూటివ్ (2) ఖాళీలకు గాను బీటెక్ బయో మెడికల్ అర్హాత గల 18 నుండి 30 సంవత్సరాల యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 42 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 34 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

# బీజేపీ ఫ్లెక్సీ ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జంపన సీతారామరాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 08 :** మణుగూరులో బీజేపీ ఫ్లెక్సీని ధ్వంసంచేసిన దుండగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆపార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు కోరారు. ఆయన శుక్రవారం ధ్వంసంచేసిన ఫ్లెక్సీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కొన్ని శక్తులు ఫ్లెక్సీల ధ్వంసానికి పాల్పడుతున్నాయని, ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. తక్షణమే పోలీసులు స్పందించి నిందితులను గుర్తించి చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షులు బట్టా భిక్షపతి, కామసాని వీరమధుసూదన్, కుంజా రామకృష్ణ, తెలగాని రవికుమార్, దుగ్గి బ్రహ్మతేజ, పాయం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు**

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 8:**

ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లేపోగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో ఆగస్టు 10వ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న వికలాంగుల మహా గర్జన సభను ఆటో కార్మిక మిత్రులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఆటో డ్రైవర్ సమస్యలను నేరుగా మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్తానని, ఆటో కార్మికులందరూ మణుగూరు సురక్ష బస్టాండు వద్దకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నరైనా ఆటో డ్రైవర్ల సమస్యలను



పరిష్కరించడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆటో డ్రైవర్లు అప్పుల పాలు కావడంతోపాటు అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆటోడ్రైవర్ల సమస్యను పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**పినపాక ప్రభాతవార్త, ఆగస్టు 8:**

నేడు రక్షాబంధన్ పురస్కరించుకొని మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల భాష ఎక్స్లెంట్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో రక్షాబంధన్ కార్యక్రమంన్ని శుక్రవారం ముందస్తు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలచేత విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు రాఖీ కట్టించారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయునిలు పాఠశాల డైరెక్టర్ బండారు నరేందర్, ప్రిన్సిపాల్ సురేష్ లకు రాఖీలు కట్టి మీటయిలు పంచారు. వేడుకలలో భాగంగా ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రాముఖ్యతను వివరించారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాన్ని జరుపుకునే పండుగ కావడంతో సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి, వారి సంరక్షణను కోరుకుంటారు. అదే సమయంలో సోదరులు తమ సోదరీమణులకు రక్షణగా





ఉంటామని ప్రమాణం చేస్తారు అని అన్నారు. ఎక్సలెంట్ విద్య సంస్థల కరెస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, నర్సా రెడ్డి, బండారు నరేందర్, ప్రిన్సిపాల్ సురేష్, సీనియర్ ఉపాధ్యాయిని వలసల మోహన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం భద్రాచలంకు చెందిన ఉడతా రమేష్ తన జన్మదానాన్ని పురస్కరించుకుని తన సతీమణి అనురాధతో కలిసి రూ.1,00,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఈ



కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

# పట్టణంలో రాఖీల సందడి

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో రాఖీల సందడి నెలకొంది. శనివారం రాఖీ పౌర్ణమి కావడంతో శుక్రవారం మహిళలు రాఖీలు, స్వీట్లు, కొత్త వస్త్రాలు కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో రావడంతో పట్టణమంతా ప్రజలతో కిక్కిరిసిపోయింది. కొత్తగూడెంలోని చిన్నబజార్, పెద్దబజార్, ఎంజీరోడ్, గణేష్ టెంపుల్, బస్టాండ్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్, విద్యానగర్ కాలనీ అంతా కొనుగోలు దారులతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శుక్రవారం సందర్భంగా కొంత మంది రాఖీ వేడుకలు నిర్వహించుకున్నారు.










# వికలాంగుల దివ్యాంగుల మహాసభ విజయవంతం చేయండి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ**

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**



ఆగస్టు 10న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు పినపాక మండలంలోని ఏడుళ్ళ బయ్యారం అడ్డ రోడ్డులో వృద్ధుల, వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా శుక్రవారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ 6000, ఇతర ఆసరా పెన్షన్లు రూ 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ 15000 లు వెంటనే ఇవ్వాలని, హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 10న ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగే వికలాంగుల దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, కంచుగట్ల వెంకన్న, గోపి కాంతారావు, ఇసంపల్లి కన్నయ్య, ఎస్కె తాజ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 08 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హైస్కూలులో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థినికి ఏరియా హెచ్‌ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్, కొడిపల్లి శ్రీనివాస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు కొడిపల్లి శ్రీలత ఆర్థిక సహాయం అందజేశారు. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్కూలు ఫీజును పూర్తిగా చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.రమేష్, రకీబ్, నగేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన కట్టా అజయ్ కుమార్

**కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:**

తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మట్టా నరసింహారావు కుమారుడు మట్టా రమేష్ కల్లూరు మున్సిపాలిటీ నందు మధిర రోడ్ లో గల ఏర్పాటు చేసిన రెండవ వస్త్ర దుకాణాన్ని శుక్రవారం మాజీ జెడ్పీటిసి కట్టా అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య, పుసులూరి శ్రీనివాసరావు, దేవభక్తుని వీరరాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శినిలో ఘనంగా రాఖీ




ఇల్లందు టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని నర్సరీ నుంచి పదవ తరగతి వరకు అన్న చెల్లెల ఆత్మీయత అనురాగాలు వెల్లి విరిసేలా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సోదర భావంతో, ఆత్మీయ అనురాగాలతో కలిసి మెలిసి ఉండాలని విద్యార్థులందరికీ రాఖీ విశిష్టతను తెలియజేసేందుకు రాఖీ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.

## పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలి..




ఇల్లందు టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

పట్టణంలోని జగదాంబ సెంటర్ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్లను బాటసారులు, ప్రయాణం చేసేవారు తప్పనిసరిగా వాడాలని మున్సిపల్ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని కోరారు.

## దివ్యాంగుల ఐక్యతకు నిదర్శనం...





ఇల్లందు, అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త :

ఇంట్లో నిరుపయోగంగా ఉన్న తన బ్యాటరీ సైకిల్ మరొకరికి ఉపయోగపడాలన్న ఉద్దేశంతో తన వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ని ఇందిరానగర్ కి చెందిన రిజ్వాన తన సైకిల్ ని 21 పిట్ ఏరియా కు చెందిన మద్దెల నరేష్ కి, నెహ్రూ నగర్ కి చెందిన రాగ తులసి వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ని బర్లపేట నివాసి అయిన విజయ భాస్కర్ కి అందించి వారి సేవా గుణాన్ని చాటుకున్నారు. ఇది ఇలా ఉండగా ఇల్లెందు సాజన్ మండల టౌన్ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో రాగ పద్మ, మహమ్మద్ ముజాహిద్ వీరి ఇరువురు సహకారంతో సాహితీ కాలేజ్ దగ్గర నివసిస్తున్న నాగ రాజేశ్వరి అనే తోటి వికలాంగురాలికి చిల్లర సామాన్లు, బియ్యము, కూరగాయలు, సబ్బులను సాజన్ వికలాంగ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ ఆధ్వర్యంలో రాజేశ్వరి కుటుంబానికి అందజేశారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా వారికి వారే సహకరించుకుంటూ వారి ఐక్యత మరొకరికి ఆదర్శంగా నిలవాలన్న ఉద్దేశంతో దివ్యాంగులు అయిన వీరు వారి వారి అవసరాలను గుర్తించి ఒకరికి ఒకరు చేయుటనందించుకోవడం హర్షించదగ్గ విషయం అభినందించేదగ్గ అంశం. ఈ కార్యక్రమంలో బిఆర్ శీను సాజన్ వికలాంగ సంఘం కమిటీ నెంబర్లు పాల్గొనడం జరిగింది .

## అర్ధనారీశ్వరుని రూపం మహా అద్భుతం

- వరలక్ష్మీ వ్రతం నాడు అర్ధనారీశ్వరుని మహదర్శనం
- రామప్పలో అర్ధనారీశ్వరునిగా శ్రీ రామలింగేశ్వరస్వామి
- భక్తుల హృదయాలను హరించిన అర్ధనారీశ్వరుడు



ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

వరలక్ష్మీ వ్రతం.. హిందువులకు చాలా ముఖ్యమైన పండుగ.. హిందూ సాంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. తెలుగు సంవత్సరంలో శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండో శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకుంటారు. లక్ష్మీదేవిని ఈ రోజున ఎంతో ప్రత్యేకంగా ఆరాధిస్తారు. ఈ పవిత్రమైన రోజున లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి, అనుగ్రహాన్ని పొందుతారు..

### - వరలక్ష్మీ వ్రతం హిందువుల ఆచారం

శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం.. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

### - అర్ధనారీశ్వరునిగా శ్రీ రామలింగేశ్వరస్వామి

వరలక్ష్మి వ్రతం సందర్భంగా అర్ధనారీశ్వర అలంకారంలో శ్రీ రామలింగేశ్వర స్వామి మహా దర్శనమిచ్చారు.. అర్ధనారీశ్వర రూపంలో రామలింగేశ్వర స్వామి భక్తులను అలరించి మనసు దోచుకున్నాడు. అర్ధనారీశ్వర అలంకారంలో రామలింగేశ్వర స్వామిని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయంలో శుక్రవారం శ్రీరామలింగేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారిని అర్ధనారీశ్వర రూపంలో అలంకరించారు. సగం భాగంలో శివుడి వైభవం, మరొక భాగంలో పార్వతీదేవి శోభ ప్రతిబింబించగా, భక్తులు ఆ రూపాన్ని దర్శించి మంత్రముగ్ధులయ్యారు. అర్ధనారీశ్వర రూపాన్ని దర్శించిన భక్తుల మనసులను పరవశింపజేసింది. మహిళలు పరమేశ్వరుని అర్ధాంగి రూపమైన వరలక్ష్మి దేవిని పూజించి కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థనలు చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ అరుదైన రూపాన్ని దర్శించుకుని జీవితంలో పుణ్యం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. అర్ధనారీశ్వర రూప దర్శనం, వరలక్ష్మి వ్రత పూజలు భక్తులకు ఆధ్యాత్మిక తృప్తిని కలిగించాయి. భక్తులు ఈ అర్ధనారీశ్వర రూప దర్శనం తమ జీవితంలో అరుదైన భాగ్యమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ రూపాన్ని చూసిన వారికి శివపార్వతుల అనుగ్రహం తప్పకుండా లభిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.

### - మండలంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అనేక దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల సుఖసంతోషాల కోసం, అష్టైశ్వర్యాలు కలగాలని వరలక్ష్మీ దేవిని ప్రార్థిస్తూ జరుపుకున్నారు. మండలంలో ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అనేక మంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, పూజలు నిర్వహించి, సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలు చేశారు.





ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదురు సమస్యల పరిష్కారానికి వినతి

ఇల్లందు అర్బన్,ఆగస్టు 8, ప్రభాతవార్త :



సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రధ్నానగా సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నది. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలి.జులై 31న జరిగిన మెడికల్ బోర్డు లో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తున్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నాం. అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నది అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరుతున్నాం. సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నాం. ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనం. ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఏరియాలో చాలా కోటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన కోటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని కోరుతున్నాము. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం రిఫరల్ సిస్టంను మార్చలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్కు గురైన కార్మికుడిని ముందుగా డిస్పెన్సరీకి తీసుకువెళ్లడం తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం తర్వాత రిఫరల్ చేయడంతో చాలా సమయం వృధా అయి విలువైన ప్రాణాలను కోల్పోతున్నందున ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే డైరెక్టుగా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. 35 లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలని కోరుతున్నాం.వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. స్థానిక సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ఐ ఎన్ టి యూసి యూనియన్ రథ సారథి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు 14 ముఖ్యమైన డిమాండ్ల సమస్యల వినతి పత్రం ను ఇల్లందు సింగరేణి డివైస్ సీఎంఓ నరసింహా రావు కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్



జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, యూనియన్ నాయకులు నరేష్,స్టాఫ్ నర్సులు సౌభాగ్య వేణి, విజయలక్ష్మి, ఉపేందర్, సుష్మా,నవ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజం లోని పేదలకు విస్తృతంగా సేవలు అందించాలి

**ి వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు**

**దంపతులకు ఘనంగా సన్మానం**

*నేలకొండపల్లి,ఆగస్టు 8 ప్రభాతవార్త:*





సమాజం లోని పేదలకు విస్తృతంగా సేవలను అందించాలని వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు వెల్లడించారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింతగా చేపట్టాలని ఆయన చెప్పారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశాల మేరకు శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని రాజేశ్వపురం గ్రామం లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి చీర సారే ను వాసవి క్లబ్ ప్రతినిధులు అందజేశారు. ఆర్ఎస్ బ్రదర్స్ వారు ఇంటర్నేషనల్ లో ఉన్నటువంటి 1300ల క్లబ్ లకు 1300 చీరలు పంపించారు. దీంట్లో భాగంగా నేలకొండపల్లి రీజియన్ కు పంపించిన 11 చీరలను ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్టిక్ వి 106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు దంపతులు, విశిష్ట అతిథి ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు దంపతులు, రీజియన్ వన్ అండ్ టు రీజియన్ చైర్ పర్సన్స్ తెల్లాకుల అశోక్ దంపతులు,కొత్త రమేష్ దంపతులు, నేలకొండపల్లి రీజియన్ పరిధి లోని ఆల్ వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి చీరెలు, పూలు, పండ్లు,వడి బియ్యంను సమర్పించి పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు దంపతులను వాసవి క్లబ్ ప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ తరఫున నేలకొండపల్లి నందు ఒక పర్మినెంట్ ప్రాజెక్టు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఆఫీసర్స్ రేగూరి వాసవి, తెల్లాకుల జయశ్రీ, అత్తులూరి నాగలక్ష్మి ్మ, బోనగిరి యుగంధర్, బూర్లేయాలాద్రి నరసింహారావు, ఆర్యవైశ్య సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ ,వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం, వాసవి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బోనగిరి రామశేషయ్య, మేళ్లచెరువు సర్వేశ్వరరావు, కొత్త క్రాంతికిరణ్, కొత్త నవ్య, కొత్త శారదాదేవి, ఒరుగంటి వరలక్ష్మి ్మ, గుండా అంజయ్య, వరగాని లక్షీ ్మనారాయణ, వివిధ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.




## ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ విరమించుకోవాలి



*దమ్మపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:*

కేంద్ర ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్రసవరణ (సర్ )ప్రక్రియను వెంటనే నిలుపుదల చేసి ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టలఅర్జున్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రం దమ్మపేటలో శుక్రవారంసిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూబీహార్లో రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకమిషన్‌ను గుప్పెట్లో పెట్టుకొని ఓటర్ల పేర్లను భారీఎత్తున జాబితా నుంచితొలగించే లక్ష ్యంతోనే సర్ ను చేపట్టారని దీనివల్ల పేదలు, మైనార్టీలు,వలస పోయిన వారు తీవ్రంగా నష్టపోనున్నారని అన్నారు. ఓటర్ల ధ్రువీకరణప్రక్రియ పారదర్శకంగా లేకపోవడంతో సర్ నిష్పక్షి కత ను ప్రజలు విశ్వసించలేకపోతున్నారని, దేశంలో నివసించే వారందరూ భారత పౌరు లేనని అన్నారు.ఎన్నికల సంఘం పట్ల దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు నెలకొన్నాయని అన్నారు.పౌరుల ఓటు హక్కును హరించే సర్ ను ఉపసహరించుకోవాలని, సర్ ప్రక్రియనుతక్కువ సమయంలో పక్షపాత ధోరణితో ఈ ప్రయత్నాన్ని చేపడితే ఎన్నికలునిజాయితీగా జరగవని, ఎన్నికల కమిషన్ నిష్పాక్షి కంగా వ్యవహరించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు కొప్పుల శ్రీను,మురారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త*



:తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టియుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుజేఎసి రాష్ట్ర కమిటీ సభ్యుడుగా నాచేపల్లి గ్రామానికి చెందిన మందడి వెంకటేశ్వరరావును ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నియామక పత్రాలను శుక్రవారం జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణమును మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉచితంగా రైలు, బస్సు పాసులను, పెన్షన్ ఇవ్వాలని, ఉద్యమకారుల పై ఉన్న పెండింగ్ కేసులను ఎత్తి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు పోటీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు తమ మద్దతును ఇవ్వాలని ఆయన కోరారు. త్వరలో అన్ని కమిటీలను నియామకం చేసి టియుజేఏసిని బలోపేతం చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుజేఏసి రాష్ట్ర నాయకులు తీగ రాములు, జి.నాగమణి, బి.నాగేశ్వరరావు, కాకమాను మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## దమ్మపేటలో రాఖీ పౌర్ణమి సందడి



*దమ్మపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో సోదరీ, సోదరుల ప్రేమాను రాగాలకు ప్రతీకగాజరుపుకునే రాఖీ పౌర్ణమి సందడి నెలకొంది. 9వ తేదీ శనివారం రాఖీ పౌర్ణమిపురష్కరించుకొని మహిళలు, యువతులు, బాలికలు తమ అన్నలకు, తమ్ముళ్ళకు రాఖీలుకట్టేందుకు గాను దమ్మపేటలో ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద సందడి చేశారు.దుకాణాల వద్ద వ్యాపారులు పలు రకాల రాఖీలను సిద్ధం చేశారు. పాల్వంచరోడ్‌లో దారా శ్రీను రాఖీల దుకాణం వద్ద చిన్నారులు, యువతులు పలు రకాలరాఖీలను కొనేందుకు రావడం జరిగింది. దీంతో దమ్మపేట అంతా సందడి వాతావరణం నెలకొంది.

# నెల నెల ఉచిత వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్జీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి**

*ి నేలకొండపల్లి, ఆగస్టు 8!! ప్రభాతవార్త*




:సిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన నేలకొండపల్లి లోని సిపియం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవన్ ) నందు జరగనున్న నెల నెల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి అండ్ ఈఎన్టి, డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృకృథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మరింత సమాచారం కొరకు 94900 98225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్షి ్మ, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శుక్రవారం మహిళలు హైందవ సంప్రదాయం ప్రకారంవరలక్షీ ్మ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందువచ్చే శుక్రవారం ప్రత్యేకంగా జరిగే ఈ వ్రతం కోసం ఉదయం నుంచే ఆడపడుచులుమంగళ స్నానమాచరించి, ఇళ్లలో పండగ. వాతావరణం నెలకొల్పారు. నియమ నిష్ఠలతోవరలక్షి ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అలంకరించి ధూప, దీప, ౖనెవేద్యాలతోపూజలు జరిపారు. పూజ అనంతరం సాటి ముత్తయిదువులను పిలిచి కుంకుమ, గాజులు,కాసులు, ప్రసాదాలు, వాయినాలను ఇచ్చిపుచ్చుకునే ఆనవాయితీ కొనసాగింది.సుమంగళిగా దీర్ఘకాలం ఉండేందుకు ఈ వ్రతాన్ని ఆచరించడం తప్పనిసరి అనిపెద్దలు చెబుతారు. సిరుల తల్లి లక్ష్మీదేవిని పూజించడం వలనఅష్టైశ్వర్యాలు ప్రసాద మవుతాయనేది విశ్వాసం. ఈ సందర్భంగా అశ్వారావుపేటతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు భక్తిప్రపక్తులతో మునిగిపోరు.

# కాలువ తెగి కొట్టుకుపోయిన ప్రత్తి పంట.



**ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధిత రైతు**

*తిరుమలాయపాలెం, ఆగష్టు 07(ప్రభాత వార్త)*

ఎస్సారెస్పీ కాలువ తెగి నీటీ వరద ఉధృతికి పూత దశలో ఉన్న ప్రత్తి పంట కొట్టుకునిపోయి అపార నష్టాన్ని మిగిల్చిందని బాధిత రైతు లబోదిబోమంటున్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గిద్దబండ (కిట్టు హోటల్)పక్కన గల ధరావత్ నరసింహారావు సుమారుగా ఎకరన్నరలో ప్రత్తి పంటను సాగు చేస్తున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఎస్సారెస్పీ కాలువ తెగడంతో నీటి వరదకి అర ఎకరం ప్రత్తి పంట కొట్టుకుపోయి రైతుకి బాధను మిగిల్చింది.పంట పెట్టుబడి కోసం వేల రూపాయలను అప్పు తెచ్చి పంట సాగు చేస్తుంటే వరద ప్రవాహానికి ప్రత్తి పంట ఆగమైందని తెలిపారు.అనేక సార్లు నీటి పారుదల సిబ్బందికి కాలువ సమస్యను విన్నవించినా సరే పట్టించుకోలేదని రైతు వాపోతున్నారు.ఇప్పటికే తెచ్చిన అప్పులకి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ సభ్యులంతా కలిసి రెక్కల కష్టం చేసి పంటను పండిస్తుంటే వరద ఉధృతి తీవ్ర నష్టాన్ని కలిగించిందని,తెలంగాణ ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు నరసింహారావు కోరారు.నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి తెగిన కాలువకి మరమ్మతులు చేయించాలని తెలియజేశారు.

# కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర,

కామేపల్లి,ఆగష్టు 8 (ప్రభాతవార్త):

కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాదయాత్ర,రాస్తారోకో,ధర్నా నిర్వహించారు.దెబ్బతిని ప్రమాద భరితంగా ఉన్న ముచ్చర్ల క్రాస్ రోడ్ నుండి ఏన్కూరు వరకు ఆర్ అండ్ బి రహదారిలో తక్షణమే మరమ్మతులు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రయాణికులు, ప్రజల నిండు ప్రాణాలను కాపాడాలని, వాహనదారులు, రైతుల అవస్థలను నివారించాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు



చేస్తూ పాదయా త్ర,రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను చూపిస్తూ ఇటు అధికారులు అటు ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ధర్నా కూడా నిర్వహించారు. లాల్య తండా నుండి ముద్దుల పల్లి మీదుగా కెప్టెన్ బంజర క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన పాదయాత్రను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా నాయకు లు బొంతు రాంబాబు,దుగ్గి కృష్ణ



ప్రారంభించారు.ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూరు వరకు దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.రోడ్డు పై గుంటలు ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అభ్యంత రం వ్యక్తం చేశారు.ఈ విషయమై ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు దృష్టి సారించి సమస్యను పరిష్క రించాలని కోరారు.లేనియెడల ఆమరణ నిరాహార దీక్షను పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, తాళ్ళపల్లి కృష్ణ,సుంకర సుధాకర్,సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి,కారేపల్లి మండల కార్యదర్శి నరేందర్,సీనియర్ నాయకులు వింజం నాగభూష ణం,బాదావత్ శ్రీను,అడపా ఉపేందర్,కిన్నెర రామచంద్ర య్య,వైరా నియోజకవర్గ నా యకులు వజ్జా రామారావు, సకినాల శ్రీనివాస్,దేగల రాంబాబు,వీరస్వామి,లావుడియా రామా,రవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బస్సులో అనారోగ్యంతో వ్యక్తి మృతి.

వైరా ఆగష్టు 8 (ప్రభాతవార్త):

వైరా బస్టాండ్ సమీపంలో సుకుమార్ జిల్లా గుడారా గ్రామానికి చెందిన దేవశిషా(30) ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మార్గం మధ్యలో మృతి చెందాడు.బస్సులో ప్రయాణికులు,బస్సు డ్రైవర్ వివరాల ప్రకారం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొంది తిరిగి వస్తుండగా భద్రాచలం బస్సులో స్వగ్రామానికి వెళ్తుండగా వైరా ఆర్టీసీ బస్టాండ్ సమీపానికి వచ్చేసరికి మృతి చెందాడు. బస్సు డ్రైవర్ వైరా బస్టాండ్ లో బస్సును నిలిపివేసి బస్సు స్టేషన్ మాస్టర్ కి సమాచారం ఇచ్చి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగా ట్రైనింగ్ ఎస్సై పవన్ వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# నాగార్జున పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

నూతనకల్.. ఆగష్టు 08 (ప్రభాతవార్త)..

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వారికి సోదర భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాఖీ పండుగ సోదర,సోదరీమణుల పండుగ అని, అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక ఈ రాఖీ పండుగ అని తెలిపారు.రాఖీ పండగ సోదర భావంతో కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొగుళ్ల వెంకటనారాయణ,మహమ్మద్ మతిన్,మొగుళ్ళ మధుసూదన్, రమేష్,వెంకట్, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, సునీ ,యాస్మిన్,హేమలత, ప్రియాంక,పావని,స్వప్న,అనూష, శృతి,వి ద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులకు అవగాహన

కామేపల్లి,ఆగష్టు 8 (ప్రభాత వార్త):

కామేపల్లి మండలంలోని కొత్తలింగాల,బర్లగూడెం గ్రామాలలో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ స్తంభాలకు (దండేములుకు) ఇనుప తీగలు కట్టడం వల్ల కలిగే నష్టాలను విద్యుత్ వినియోగదారులకు ఇంటింటికి వెళ్లి ఆయన వివరించారు. ముఖ్యంగా తండాలు, కాలనీలు,గ్రామాల్లో ఇలాంటి చర్యల వల్ల జరిగే విద్యుత్ ప్రమాదాలను గురించి హెచ్చరించారు.ఇనుప తీగల స్థానంలో నైలాన్ దారాలు వాడాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమం



లో లైన్మెన్ ముడిక శ్రీనివాస్‌రావు,విద్యుత్ వినియోగదారు లు, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయన్న ముదిరాజ్ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి ఆగష్టు 8 (ప్రభాతవార్త):

తిరుమలగిరి మండలంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు తిరుమలగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి మేడబోయిన యాదగిరి (స్వామి) తోట ఉపేందర్ దొంతర బోయిన నరసింహా ఈదునూరి యాకయ్య ఈదునూరి మహేష్ !! నరేష్ కే సురేష్ ఎం నరసయ్య జి శ్రీనివాస్ ఎం మహేష్ ఎం అంజయ్య ఎం ఉప్పలయ్య బి బబుల్ ఎం సుమంత్ జి వెంకటేష్ వీ మహేష్ మెడబోయిన యాకయ్య భాష బోయిన జయపాల్ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కరువు

కామేపల్లి,ఆగష్టు 8 (ప్రభాత వార్త):

104 ఎఫ్ డి హెచ్ ఎస్ ఉద్యోగులకు గత 9 సంవత్స రాలుగా ఉద్యోగ భద్రత,వేత నాల సమస్య వెంటాడుతూనే ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా 104 వైద్య ఆరోగ్య సంచార వాహన పథకాన్ని సంస్కరిస్తాం అన్న మాట అటుంచి నేడు ఉద్యోగుల భద్రతే ప్రశ్నార్థకంగా మారింది.తెలంగాణా ఏర్పడిన తరువా త 1097 మంది 104 ఉద్యోగు లు జిల్లా ఆసుపత్రులలో... ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు,సెక్యూరి టీ గార్డులు విధులు నిర్వహిస్తు న్నారు.పండుగ వచ్చినా, ఇంట్లో ఎవరికైనా రోగం వచ్చినా, స్కూలు ఫీజులు చెల్లించాలన్న... కడు దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో కమిషనర్, మహిళా కుటుంబ సంక్షేమ శాఖలో 175 మందికే కొనసాగింపు ఉత్తర్వులు ఇచ్చినారు.మిగిలిన 900 మంది 104 ఉద్యోగుల భవితవ్యం అగమ్య గోచరంగా మారింది.తెలంగాణ 104 తెలంగాణా రాష్ట్ర కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, రాష్ట్ర నాయకులు ఎన్.ఎస్. ప్రకాశ్,శ్రీనివాస్ పిలుపు మేరకు 30 జిల్లాలలో విధులకు విరామం ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారని జిల్లా, రాష్ట్ర 104 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జొన్నల గడ్డ మన్మథరావు



శుక్రవారం తెలిపారు.జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు లాల్ నాయక్ ను కలిసి వారం రోజులు వైద్య ఆరోగ్య శాఖలో విధులకు విరామం ప్రకటిస్తున్న ట్లు వినతి పత్రం సమర్పించా రు.కామేపల్లి ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు,జె.భవానీ ప్రసాద్, కొట్టే రమేష్,అజయ్, విప్పా చంద్రమోహన్,నరేంద్రా చారి,ధనంజై,104 ఉద్యోగులు పాల్గొన్నారు.వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి,హెల్త్ డైరెక్టర్, సి ఎఫ్ డబ్ల్యూ కమిషనర్ సంగీత సత్యనారాయణ లకు సమస్యను నివేదిస్తామని డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందూ లాల్ నాయక్ 104 ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

# నేడే రాఖీ



తిరుమలగిరి ఆగష్టు 8 (ప్రభాతవార్త

నేడే రాఖీ రాఖీ పండుగ సందర్భంగా అన్న చెల్లెల పత్రిక రాఖీ పండుగ అక్క తమ్ముడికి రాఖీ కడుతుంది చెల్లె అన్నకు రాఖీ కడతారు పురాతన నుంచి వస్తున్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని పెంచే ఈ రాఖీ పండుగ సందర్భంగా అన్న చెల్లి అక్క అన్నా తమ్ముడు కలుసుకొని ఒకరికి ఒకరు ప్రేమానురాగాలు పంచుకుంటారు నాటు నుండి వస్తున్న సంస్కృతి సంప్రదాయాన్ని ఇప్పటికీ దేశంలో రాఖీ పండుగను ఎంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు ఈ రాఖీ పండుగ సందర్భంగా ఎక్కడ ఉన్న అన్నా చెల్లెలు కలుసుకొని రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు అన్నాచెల్లెళ్ల అనుబంధమే ఈ రాఖీ పండుగని పెద్దలు చెప్పిన పండుగ ఈ రాకి నాటినుండి నేటి వరకు కూడా ఆనవాయితీగా వస్తున్న ఈ రాఖీ పండుగ సందర్భంగా అన్నా చెల్లెలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

తిరుమలగిరి ఆగష్టు 8 (ప్రభాతవార్త.

శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీ గణేష్ దేవాలయంలో శుక్రవారం నాడు మహిళలు వరలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు కిరణ్ శర్మ తెల్లవారుజామునే తిరుమల హిల్స్ లోని సాయిబాబాకు మరియు గణేష్ టెంపుల్ లో గణేష్ కు ప్రత్యేక పూజ అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయం లోపల మహిళలు అమ్మవారి శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. భక్తులు



అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జేవీఆర్ కిష్టారం ఓసీలను సందర్శించిన సింగరేణి ఈడి వెంకన్న

**- ఓసిల్లో ఉత్పత్తి ఉత్పాదకతపై అధికారులతో చర్చించిన ఈడి..**

*సత్తుపల్లి ఆగస్టు 8 (ప్రభాతవార్త) :*



సత్తుపల్లి లోని జేవీఆర్ కిష్టారం, సి హెచ్ పి లను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ( కోల్ మూమెంట్) బి వెంకన్న జాదవ్ ఐఆర్ టి ఎస్ శుక్రవారం సందర్శించారు. కిష్టారం ఓసి కోల్ బెంచ్ షావెల్ దగ్గర తనిఖీ చేసి ఉత్పత్తి నాణ్యత పై పరిశీలించారు. జేవీఆర్‌ఓసి ఓపెన్ కాస్ట్ లోని బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకథపై అధికారులతో ఈడి వెంకన్న చర్చించారు. అనంతరం జి.వి.ఆర్ ఆర్ సి హెచ్ పి లోని రైల్వే అధికారులతో బొగ్గు రవాణా నిర్వహణలో ప్రస్తుత పరిస్థితులపై ఈడి చర్చించారు. శైలో రాపిడ్ లోడింగ్ వ్యవస్థ లను పరిశీలించి, అధికారులకు బొగ్గు లోడింగ్ వేగాన్ని నాణ్యత నియంత్రణ చర్యలను పటిష్టం చేయటంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఈడి వెంకన్న సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు, జేవీఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, యం వి నరసింహారావు, సిహెచ్ పి డిజిఎం సోమశేఖర రావు, ఏరియా ఇంజనీరు సూర్యనారాయణ రాజు, క్వాలిటీ ఇన్చార్జి మదన్ మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ తొరియా, సివిల్ ఎస్ ఇ రవికుమార్, రైల్వే ఏరియా మేనేజర్ ఏ రాజేంద్ర బాబు ఏరియా ఇన్స్పెక్టర్ కేవై పాషా పలువురు అధికారులు పాల్గొన్నారు.




# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయండి

*తల్లాడ, ఆగస్టు 08, (ప్రభాతవార్త):*



ఈ నెల 11వ తేదిన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ కె. ప్రత్యూష కోరారు. శుక్రవారం తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆగస్టు 11వ తేది అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో నులి పురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె. సురేష్‌కుమార్, ఎంపిడిఓ సురేష్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి, విద్యాశాఖ నుండి శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు రాకుండా నైలాన్ తాడునే వాడాలి...

**- ఏ.డి.ఈ ప్రసాద్ బాబు..**

**- కాకర్లపల్లిలో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన...**

*సత్తుపల్లి ఆగస్టు8 (ప్రభాతవార్త) :*



గ్రామాల్లో తరను విద్యుత్ ప్రమాదాలు జరుగుతుండటంతో వాటి నుండి నివారణ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా బట్టలు ఆరేసేటప్పుడు నైలాన్ తాడును మాత్రమే వాడాలని సత్తుపల్లి విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు గ్రామస్తులను కోరారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో శుక్రవారంవిద్యుత్ షాక్ పై గ్రామస్తులకు ఆయన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడి ఈ ప్రసాద్ బాబు మాట్లాడుతూ బట్టలు ఆరేసుకునేందుకు, ఇంకా ఏ పని నిమిత్తం అయినా నైలాన్ తాడును మాత్రమే వాడాలని, ఐరన్ వాడితే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని, దాని వలన ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని గ్రామస్తులందరికీ తెలియజేశారు. ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఐరన్ తీగను వాడొద్దని సూచించారు. ఒక ఇంటిలో వారే స్వయంగా నైలాన్ తాడును తీసుకువెళ్లి బట్టలు ఆరేసుకునేందుకు ఇంట్లో కట్టి చూపించారు. నైలాన్ తాడు వలన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలు జరగవని, కరెంటు షాక్ లపై అవగాహన కల్పించారు. కరెంటు వైర్లు ఏమైనా డామేజ్ అయినా, తొందరపడి ముట్టుకోవద్దని, ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, కరెంటు విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దు అని, మనం తీసుకునే జాగ్రత్తలతో ప్రాణాలను నిలబెట్టుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, జూనియర్ లైన్ మెన్ చంద్రశేఖర్ గ్రామస్తులు ఉన్నారు.

# నైలాన్ వైరు వాడకంపై అవగాహన

*తల్లాడ, ఆగస్టు 08, (ప్రభాతవార్త):*



విద్యుత్‌శాఖ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశానుసారం తల్లాడ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లారం గ్రామంలో నైలాన్ వైరు వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లాడ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ గృహాలలో వస్త్రాలు ఎండబెట్టుకునే నిమిత్తం, ఇతర అవసరముల నిమిత్తం కట్టుకునే దండెములను ఇనుప తీగలతో కట్టడం వలన గృహాలలో విద్యుత్ వైరింగ్ తీగలు, ఫ్యాన్లు, నీటి మోటార్లు షార్ట్ అయినప్పుడు వాటి నుంచి రిటర్న్ విద్యుత్ సరఫరా జరిగి బట్టలు ఎండవేస్తున్న ఇనుప తీగల ద్వారా షాక్ తగిలి ఎంతో మంది మృత్యువాత పడటం జరిగిందన్నారు. ఇనుప తీగల స్థానంలో ప్లాస్టిక్ లేక నైలాన్ వైర్లను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి రాజీవ్ గాంధీ మెమోరియల్ స్మారక పోటీలు

*కల్లూరు, ఆగస్టు 08, (ప్రభాతవార్త*



రాజీవ్ గాంధీ మెమోరియల్ స్మారక అండర్ 16 ఇయర్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పోటీలు విజయవంతంగా ముగించడం జరిగినది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆలకుంట నరసింహం, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి గుడి టెంపుల్ చైర్మన్ దారా రంగా, ముస్లిం మైనార్టీ కమిటీ మెంబర్ ఉస్మాన్, కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి రాజీవ్ గాంధీ మెమోరియల్ స్మారకపోటీల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్ హార్వెస్ట్ స్కూల్ ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు జట్ల మధ్య హోరాహోరీగా జరిగినది ఈ మ్యాచ్ కి విన్నర్ ఆఫ్ ట్రోఫీగా హార్వెస్ట్ హై స్కూల్ ఖమ్మం ట్రోఫీగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు కైవసం చేసుకొనుట జరిగినది. ఈ రాజీవ్ గాంధీ మెమోరియల్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహణ కార్యక్రమాన్ని సీనియర్ క్రికెటర్ మతిన్ నాగేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి.బోడ భీమా వీర రాఘవయ్య, టెక్నికల్ కమిటీ తల్లపురెడ్డి గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్, గోపి, నాగబాబు, కల్లూరు క్లబ్ మెంబర్స్ నరసింహారావు, అశోక్, ఆనంద్, రాయల్, సాయి, ఇంకా క్లబ్ మెంబర్స్ అందరూ పాల్గొని టోర్నమెంట్ ని విజయవంతం చేయడం జరిగినది. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్లు, ప్లేయింగ్ డ్రస్సు ను ధారా రంగా, భాగం నెరజా దేవి, ఆలకుంట నరసింహారావు అందిస్తానని హామీ ఇవ్వటం జరిగినది.

# ఇంటింటా ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

*పెనుబల్లి, ఆగస్టు 8, (ప్రభాతవార్త) :*





మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని కొలిచే శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని మండల పరిధిలోని మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని తీరొక్క పూలతో, తీరొక్క నగలతో, కరెన్సీ నోట్లతో అలంకరించి వరలక్ష్మి వ్రతాన్ని చేసుకున్నారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన పిండి వంటలు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి అనంతరం వరలక్ష్మీ వ్రతానికి పిలిచిన ముత్తైదువులకు అమ్మవారి యొక్క ప్రసాదాన్ని, అమ్మవారి దగ్గర వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పూజ చేసిన గాజులను,నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు.

# ఘనంగా వరలక్ష్మి వత్రాలు

*తల్లాడ, ఆగస్టు 08, (ప్రభాతవార్త) :*



శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మండలంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శనివారం రక్షాబంధన్ కావడంతో రాఖీల దుకాణాలు, స్వీట్ షాప్‌లలో తల్లాడ పట్టణంలో రద్దీ పెరిగింది. ప్రధానంగా మహిళలు ఇళ్ళల్లో పూజా కార్యక్రమాల్లో నిమఘ్నమయ్యారు.

# ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



**కొత్తగూడెం, ఆగస్టు 8 – (ప్రభాతవార్త):** ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు అడిషనల్ సీఎంఓ డాక్టర్ ఉష అధ్యక్షతన ఈ నెల 6,7 తేదీల్లో సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ప్రసూతి వార్డులో, గర్భవతులు, బాలింత తల్లులకు హెల్త్ ఆఫీసర్ లలిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను, తల్లికి కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు. తల్లిపాలు, ముర్రుపాలు విషయంలో ఉండే సాధారణ అపోహలను, నిజాలను వివరించారు. పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి తెలియజేశారు.

# బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పాటుపడాలి

**మండలకేంద్రంలో ఈనెల 12న ధర్నా.**

**సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**

**కూసుమంచి, ఆగస్టు 8 (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 12న మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో ఎడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శివర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కులగణన పూర్తి అయిందని దీని ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని పార్టీల రాజకీయ పార్టీలూ మద్దతు ఇచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ అమల్లో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ను అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు ను పంపిస్తే గవర్నర్ జాప్యం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్రాల్లో ఒకలా..తెలంగాణలో మరోలా..బీసీ రిజర్వేషన్లను బీజేపీ పాలిత ప్రాంతాలలో అమలు చేస్తూ ఆ పార్టీ నాయకులు ఇక్కడ అడ్డుకోవడం బీజేపీ ద్వంద్వ వైఖరి బయటపడిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని అక్రమ డిమాండ్ ను బీజేపీ ముందుకు తీసుకొస్తుందని, కానీ గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ.. తెలంగాణలో మాత్రం అమలు చేయకూడదని అడ్డు తగలడమేంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఆలోచించి, బీసీ




రిజర్వేషన్లకు అందరూ మద్దతు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ అమల్లో కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టాలన్న ఎన్నికల కమిషన్ ప్రత్యామ్నాయాన్ని బీజేపీ స్వార్థపూరితంగా ఉపయోగించుకుంటుందని, సవరణ పేరుతో దొంగ ఓట్లను బీజేపీ భారీ నేరపూరిత మోసానికి పాల్పడుతుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 1,00,250 దొంగ ఓట్లు ఉన్నట్లు రుజువైందని, దేశంలో బీజేపీ ఇలాంటి మోసాలకు పాల్పడి, ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, బషీరుద్దీన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, గన్య నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కార్తిక్, పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రంలో రాఖీ వేడుకలు.

*తిరుమలాయపాలెం ఆగస్టు 08(ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఒకటో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ ఇప్పల గీత అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారి బాలికలతో బాలురుకి రాఖీ కట్టించి సోదర సోదరీమణులు మధ్య గల అనుబంధాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోబుట్టువుల మధ్య విడదీయరాని బంధానికి గుర్తుగా జరుపుకునే పవిత్రమైన పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు.రాఖీ వేడుక సోదర ప్రేమను,ఆప్యాయతను,ఐక్యతను తెలియచేస్తుందని తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు ఉత్సాహంగా రాఖీ సంబరాల్లో పాల్గొని తమ స్నేహ బంధాన్ని చూపారు.రాఖీ అనంతరం చిన్నారులందరికీ స్వీట్లు పంచి పెట్టారు.ఇదిలా ఉండగా అంగన్వాడీ టీచర్ గీత సైతం చిన్నారులకు రాఖీ కట్టి వారి పై గల ప్రేమను,మమకారాన్ని చాటుకున్నారు.

# పారిశుధ్యం అస్తవ్యస్తం..

**- ప్రభలుతున్న విష జ్వరాలు..**

**-కొనిజర్ల మండలంలో రెండు రోజుల్లో**

**ఇద్దరు మహిళలు మృతి**

**కొణిజర్ల ఆగస్టు 08 ప్రభాత వార్త:**



గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తమై, ఎక్కడికక్కడ చెత్త మురుగు పేరుకుపోయి దోమలు విజృంభించి ప్రజలపై స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలపై విష జ్వరాలు ప్రభలి, మంచం పట్టి ప్రాణాలు పోతున్న దుస్థితి కొణిజర్ల మండలంలో దాపరించింది. మండల పరిధిలో గల గ్రామాల్లో పారిశుధ్య లోపంతో డ్రైనేజీలు దోమలకు నిలయాలై విజృంభించడంతో ప్రజలకు విష జ్వరాలు ప్రభలి, మంచం పడుతున్న దుస్థితి నెలకొనగా, గురువారం డెంగ్యూ లక్షణాలతో పెద్దగోపతి గ్రామానికి చెందిన గ్రామ దీపిక రమాదేవి చనిపోగా, ఆ మరుసటి రోజు శుక్రవారం తనికెళ్ళ గ్రామానికి చెందిన కూడా కూసుపూడి హరిత అనే 35 సంవత్సరాల మహిళ చనిపోవడంతో మండలంలో ప్రజలు భయాందోళనకు గురవుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు డెంగ్యూ సోకిందని , పరీక్షలకు పంపామని బాధితురాలు భర్తకు తెలిపారని అన్నారు. కానీ ఆ జ్వరానికి కారణాలు ఇంతవరకు తెలియక అయోమయంలో ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. రెండు రోజు వ్యవదిలో కేవలం మూడు, నాలుగు రోజుల జ్వరంతో ఇద్దరు మహిళలు మృతి చెందడం పట్ల ఆయా గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి దాపురించింది. ఇలా మిగతా గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని దుస్థితి లేకపోలేదు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలల పూర్తి కావచ్చునా గ్రామాల్లో కనీసం ఒక్కసారి కూడా బ్లీచింగ్ చల్లి దోమల మందు ఫాగింగ్ చేసిన దాకలాలు లేవని నాయకులు, ప్రజల విమర్శ . ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో అపరిస్కృతంగా ఉన్న పారిశుధ్యంని తొలగించేలా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు నాయకులు,ప్రజలు కోరుతున్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. డాక్టర్ రాధాకృష్ణ రెండు రోజుల వ్యవధిలో విష జ్వరాల లక్షణాలతో పెద్దగోపతి ప్రాథమిక వైద్యశాల పరిధిలో ఇద్దరు మహిళలు చనిపోయిన విషయం నా దృష్టికి వచ్చి,వారు పొందిన వైద్య చికిత్సపై విచారించగా వారి రిపోర్టుల్లో డెంగ్యూ టెస్ట్ నిర్ధారణ కాలేదని తెలిపారు. ప్రజలు అధైర్య పడొద్దని ఆరోగ్యం పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని , అదే తగ్గుతుందిలే అని అలసత్వంతో ఉండకూడదని ,జ్వరం, తదితర అనారోగ్య లక్షణాలు కనబడ్డ వెంటనే సంబంధిత ఆరోగ్య కేంద్రానికి రావాలని వైద్యుల చికిత్స, సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పెద్దగోపతి ప్రాథమిక వైద్యశాల వైద్యులు రాధాకృష్ణ కోరినారు. డెంగ్యూ కిట్లు కూడా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో పల్లె దవాఖానాల్లో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారికి రక్తం నమూనాలు సేకరించి పరీక్షలకు పంపుతున్నామని కోరి, ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరినారు.

# వరలక్ష్మీ వ్రతాన్ని భక్తితో నిర్వహించిన మహిళలు

**కామేపల్లి,ఆగస్టు 8 ప్రభాత వార్త:**



కామేపల్లి మండల కేంద్రంలో మహిళలు శుక్రవారం వరలక్షీ ్మ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇళ్లలో లక్షీ ్మదేవిని పూజించి, నగదు,బంగారు ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.వాయినాలు సమర్పిం చి పెద్దల ఆశీర్వాదాలు పొందా రు.కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారుఈ కార్యక్రమంలో కేశగాని కనకలక్షి ్మ,గాదె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి సాయిబాబా మందిరంలో మహిళల ప్రత్యేక పూజలు

**-సాంప్రదాయబద్ధంగా కుంకుమార్చన**

**కామేపల్లి,ఆగష్టు 8 ప్రభాతవార్త:**
శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు జరుపుకునే వరలక్షి ్మ వ్రతం ను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన కామేపల్లి షిరిడి సాయిబాబా మంది రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వరలక్షి ్మ వ్రతం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన,ప్రత్యేక పూజలు నిర్వ హించారు.మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వ ర్యంలో పూజారి కారేపల్లి తిరుమల రామాచార్యులు వరలక్షి ్మ వ్రత సంకల్పాన్ని చెపుతూ అష్టలక్షి ్మ విశిష్టతను వివరిస్తూ పూజను నిర్వ హించారు.మొండ్రు పుల్లయ్య గురుస్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గునిగంటి వెంకటేశ్వర్లు,భాగం రామారావు,కొమ్మినేని సత్యనారాయణ,దీవెల నరసింహారావు, కోటగిరి రాము,రమణ,మొండ్రు మురళి,రోహిత్,కురం రామ్ చరణ్,గునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొ న్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ముమ్మరంగా డ్రై డే కార్యక్రమం!**

*తిరుమలాయపాలెం, ఆగస్టు 08(ప్రభాత వార్త)*



మన ఇంటితో పాటుగా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచితే మన ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని పంచాయితి కార్యదర్శి పగడాల రాజ్ కుమార్ అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత,పారిశుద్ధం పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో సంక్రమించే సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నివాస గృహాల మధ్య ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించాలని,టైర్లు,కొబ్బరి బోండాలు,కూలర్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు.నిలువ ఉన్న నీటిలో దోమలు ఆవాసాలుగా ఏర్పడి వృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాల బారినపడకుండా ప్రజలు దోమల తెరలు వాడాలని వివరించారు.గ్రామాల్లోని వీధులన్ని కలియ తిరుగుతూ బ్లీచింగ్ చేయించారు.నీటి కుంటలు,పాత బావుల్లో ఆయిల్ బాల్స్ వదిలారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కూరపాటి లత,దోమల సత్యవతి,మోటమర్రి నాగేంద్ర,అంగన్వాడీ కార్యకర్త నెల్లుట్ల పుష్పావతి,పంచాయితి సిబ్బంది గుర్వయ్య,రాధ, గంటా రాజ్ కుమార్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాఖీ పౌర్ణమి

- పవిత్ర ప్రేమను చాటిచెప్పే రక్షాబంధాన్
- రాఖీలకు భలే గిరాకీ
- కిటకిటాడిన నగరంలోని స్వీట్ హోమ్లు
- సందడిగా మారిన నగరం వీధులు





**ఖమ్మం కల్చరల్ ఆగస్టు8 ప్రభాతవార్త:**
హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణమాసం పౌర్ణమి రోజు అనురాగ బంధాల ప్రతీక అయిన పండుగా రాఖీ పౌర్ణమి. ఈ పండుగను దేశమంతటా సోదరులు సోదరిమణుల మధ్య ప్రేమ, అప్యాయతకు గుర్తుగా జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో ఈ పండుగను రక్షాబంధన్ అని పిలుస్తారు. రక్షా అంటే రక్షణ, బంధన్ బంధం అని అర్థం. సరల వేళల తమకు రక్షణగా నిలువాలని కోరుకుంటూ స్త్రీలు తమ సోదరుల ముంజేతికి రాఖీ కట్టి ఆశీస్సులు అందుకుంటారు. అదేవిధంగా సోదరుడు రాఖీ కట్టిన చెల్లిని ఏ సమస్యలు రాకుండా జీవింతాంతం రక్షగా ఉంటానని భావించే పండుగగా రాఖీ పౌర్ణమిని జరుపుకుంటారు. శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితో పాటు పాతళంలో ఉండిపోతాడు. శ్రీ మహలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధన్ కట్టి తన భర్తని వైకుంఠానికి తీసుకెళ్తుంది అందుకే రక్షాబంధానికి ప్రాధాన్యత ఏర్పాడింది. పురాణాల ప్రకారం అన్నా చెల్లెలైన ద్రౌవది శ్రీకృష్ణుడికి అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుండట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలుకు కట్టు కట్టింది. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతీగా దుశ్శాసనుడు దురాగతం నుండి కాపాడుతాడు. దీంతో అన్నా చెల్లెల బంధం గొప్పదని భావిస్తూ రాఖీ పౌర్ణమిని జరుపుకుంటారు. రాఖీ పండుగ వచ్చిందంటే ఇళ్లంతా సందడే సందడి చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా అన్ని వయస్సుల వారు రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకుంటారు. అన్నదమ్ములపై ఉన్న అనురాగం. ప్రేమను చూపించడానికి.. చెల్లెకు అక్కలకు అది అపురూపమైన కానుక, సోదరభావానికి అది ప్రతీక.. అదే రాఖీ. రక్షాక బంధన్ వేడుకలకు ఖమ్మం నగరం రెడి అయింది. శని వారం రాఖీ పౌర్ణమి నేపథ్యంలో శుక్రవారం నుంచి నగరంలోని రాఖీ అమ్మకాల దుకాణాలు, స్వీట్ల దుకాణాలు సందడిగా కనిపించాయి. ఇప్పటికే చెల్లెళ్లు, అక్కలు వారి సోదరులకు రాఖీ కట్టేందుకు, వారితో రాఖీ కట్టించుకునేందుకు సోదరులు వివిధ ప్రాంతాల నుండి నగరానికి చేరుకుంటున్నారు. నగరంలోని వీధులన్ని కళకళలాడుతున్నాయి. నగరంలోని బస్టాండ్, కస్పాబజాం . ఆర్అండ్ బి గెస్ట్ హౌస్, రోటరీనగర్, ఇల్లెందు క్రాస్ రోడ్డు. బస్ డిపో రోడ్డు, కాల్వోడ్డు, గాంధీచౌక్, రావిచెట్టు బజార్, గట్టయ్య సెంటర్, వరంగల్ క్రాస్రోడ్డు తదితర ప్రాంతంలో రాఖీ అమ్మకాలు జోరు ఉపందుకుంది. రాఖీల కోసం మహిళలు బారులుతీరి కొనుగోలు చేస్తున్నారు. రాఖీలతో పాటుగా స్వీట ను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేసేందుకు మహిళలు ఉపక్రమించడంతో నగరంలోని స్వీటు హోంలు కిటకిటలాడుతున్నాయి. స్వీట్ బాక్స్ లను తీసుకొని సోదర ఇళ్ళకు వెళ్తున్నారు. 2రోజుల నుంచే రాఖీల అమ్మకం జోరందుకుంది. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మార్కెటులో రకరకాల రాఖీలు దర్శనమిస్తున్నాయి. గతంలో కంటే భిన్నంగా ఈ సారి సృజనాత్మకతతో కూడిన రాఖీలు మార్కెటులోకి వచ్చాయి. సాధారణ రాఖీలు రూ.5 నుండి 60 రూపాయల వరకు లభింస్తుండగా ముత్యాలు రాళ్ళు పొదిగిన రాఖీలు మాత్రం 100 నుంచి 1000 రూపాయలు పలుకుతున్నాయి. సంస్కృతికి సాంప్రదాయాలకు నిలిచే రాఖీ పౌర్ణమి శని వారం ఘనంగా జరుపుకొనున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో జిల్లా కలెక్టర్





**ఖమ్మం, ఆగస్టు 08, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలి

- మణుగూరు ఏరియా త్రైపాక్షిక సమావేశంలో డీఎంఎస్ ఉమేశ్ ఎం. సావర్కర్
- ఎక్కువ శాతం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు
- సింగరేణి డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 08 :**




ప్రతి సంవత్సరం త్రైపాక్షిక రక్షణ సమావేశాన్ని నిర్వహించాలని, ప్రతిగనిలో రక్షణపై సైన్‌టిఫిక్ స్టడీ నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించాలని డీఎంఎస్ ఉమేష్ ఎం సావార్కర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్ నందు నిర్వహించిన 18వ ఏరియా లెవెల్ త్రైపాక్షిక రక్షణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అత్యధిక ఉత్పత్తి అనగా సంవత్సరానికి 10మిలియన్ టన్నులు సాధించే గనుల్లో పీకేఓసీ ఉండడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టర్లకు, మేనేజ్మెంటుకు మధ్య సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలన్నారు. నైట్‌షిఫ్ట్ విధులు నిర్వహిస్తున్నందువలన లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. సింగరేణి కార్మికులతో పాటు ఓబీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు రక్షణ, వేతనాల చెల్లింపులు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు మెరుగ్గా ఉండాలన్నారు. అనంతరం సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరంలో మణుగూరు ఏరియాలో 100శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా తనరక్షణపట్ల తానే బాధ్యత వహించాలన్నారు. ఎక్కువశాతం ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలని, మైన్స్ యాక్సిడెంట్ల కంటే రోడ్డు యాక్సిడెంట్ల ద్వారానే ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. రక్షణ పరికరాలు ఏర్పాటుచేయడానికి ఎంత ఖర్చుచేసేందుకైనా సింగరేణి సిద్ధంగా ఉందన్నారు. 2025-26 సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించేందుకు ఉద్యోగులందరూ సమిష్టిగా కృషిచేయాలన్నారు. తొలుత జ్యోతిప్రజ్వళన, సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ అమరులైన వారికి మౌనం పాటించి రక్షణ ప్రతిజ్ఞతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో డీఎంఎస్(ఎలక్ట్రికల్) ఎస్‌సీజెడ్ ఆనంద్‌వెల్, డిప్యూటీ డైరెక్టర్(మైనింగ్) ఎస్‌సీజెడ్ పి.వసంత్‌కుమార్, జీఎం(సేఫ్టీ) చింతల శ్రీనివాస్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం(సేఫ్టీ) కృష్ణగోపాలతివారీ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, సి.త్యాగరాజన్, వి.కృష్ణంరాజు, ఎస్వోటూ జీఎం జి.శ్రీనివాసాచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, మణుగూరుఓసీ పీవో కె.చంద్రశేకర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, ఏజీఎం(ఐఈడీ) సీహెచ్ రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేపీహెచ్‌పీ) మదన్‌నాయక్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో జ్యోతీర్మయి, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్‌వో కార్యాలయంలో శిశు మరణ సమీక్షా సమావేశం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:**
డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మీ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఐడీవోసీలో శివు మరణ సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ వీరబాబు, డాక్టర్ సాగరిక, ప్రోగ్రాం ఆఫీసర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డిలు పాల్గొన్నారు. జిల్లాలో శిశు మరణాలను తగ్గించే వ్యూహాలను చర్చించడం ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం. ముందస్తు గర్భధారణను నివారించడానికి జంటలలో కుటుంబ నియంత్రణ, అంతర పద్ధతులను ప్రోత్సహించడం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.